జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :213 పేజీలు 8 వెల : 5 మంగళవారం 15 ఏప్రిల్ 2025






# గోసంరక్షణను పెద్ద బాధ్యతగా చేపట్టాం

గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు

పాడైన మందులను ఇచ్చి గోవుల ఆరోగ్యం దెబ్బతీసారు

భూమనకరుణాకర్ ఆరోపణల్లో వాస్తవం లేదు

టిడిడి ఇవో శ్యామలరావు వివరణ

2లో..

# అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక

అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు

దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే

రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం

మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం.

## పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



గుంటూరు: అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్

మిగతా 2లో

# బాణా సంచా పేలుడు మృతులకు పోస్ట్ మార్టమ్



2లో..

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

## కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు



తిరుమల: ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రి నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరా హస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ అమరావతి తదితర పనులపై చర్చించే ఛాన్స్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ- తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు .

# అమరావతి భూ కేటాయింపులపై శ్వేతపత్రం

## ఎవరెవరికి ఏ పద్దతిన కేటాయించారో చెప్పంది
## కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్



**అమరావతి:** రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లు-గా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడీ అని ప్రశ్నించారు.



2లో..

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు

అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్

హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

చండీఘడ్: అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేడ్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని

మిగతా 2లో

# విశాఖలో వైసిపికి మరో షాక్ ఇద్దరు కార్పోరేటర్ల రాజీనామా



**విశాఖపట్నం:** విశాఖపట్నంలో తాజాగా వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మేయర్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన సమయంలో వైసీపీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు.. ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. ఆ పార్టీ సీనియర్ నేత బెహరా భాస్కర్ రావుతోపాటు- 91వ వార్డు కార్పొరేటర్ జోత్స్న, 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివ దేవ రాజీనామా చేశారు. అయితే వీరు మరికొద్ది రోజుల్లో జనసేన పార్టీలో చేరనున్నారు. అందుకు ముహూర్తం సైతం ఖరారు అయినట్లు- తెలుస్తోంది. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో వీరు ఆ పార్టీ కండువా కప్పుకోనున్నట్లు- సమాచారం. మరోవైపు విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయ రసవత్తరంగా మారాయి. వైసీపీ నేత, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నోటీ-సు జారీ చేసే నేపథ్యంలో ఇద్దరు వైసీపీకి కార్పొరేటర్లు రాజీనామా చేయడం ఆ పార్టీ నేతలో ఒకింత విస్మయం వ్యక్తమవుతోంది. అదీకాక ఈ అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 19వ తేదీన జీవీఎంసీ కౌన్సిల్ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఇంకోవైపు ఇటీ-వల 74వ డివిజన్ కార్పొరేటర్ వంశీ రెడ్డి సైతం వైసీపీని వీడారు. ఆయన కూడా జనసేన గూటికి చేరతారని తెలుస్తోంది. మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు సమయం సమీపిస్తున్న తరుణంలో.. ఇలా ఒక్కొక్కరు వైసీపీని వీడిడం పట్ల ఆ పార్టీ నేతల్లో ఒకింత ఆందోళన రేకెత్తుతోంది. అదీకాక.. మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమవుతోన్న తరుణంలో.. తమ కార్పొరేటర్లను రక్షించుకునేందుకు వైసీపీ సిద్ధమైన సంగతి తెలిసిందే. అందులో భాగంగా క్యాంప్ రాజకీయాలకు తెర తీసింది. ఆ క్రమంలో పలువురు కార్పొరేటర్లను విదేశాలకు వైసీపీ తరలించిన సంగతి తెలిసిందే.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# గోసంరక్షణను పెద్ద బాధ్యతగా చేపట్టాం

**తిరుపతి:** టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిటిడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటు-చేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోంద న్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు తెలిపారు. , పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. టిటిడి గోశాలలో 100 ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టిటిడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలను నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈఓ తోసిపుచ్చారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు ఎస్వీ గోశాలలో చాలా అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అప్పట్లో ఎస్వీ డెయిరీ ఫామ్‌లో టిటిడి విజిలెన్స్ నివేదిక సమర్పించిన వీడియో క్లిప్పింగ్‌లు మరియు గణాంక ఆధారాలను, టిటిడి గోశాలలో జరిగిన దుర్వినియోగాన్ని మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గోవులు ప్రతి నెల సగటు-న 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. 2024 ఏడాది నాటికి 179 గోవులు మరణించగా, 2025 ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 43 గోవులు మృతి చెందాయన్నారు. చనిపోయిన గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా సహజ మరణాలేనన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 59 లేగ దూడలు జన్మించాయన్నారు. వాస్తవాలు ఇలా వుంటే టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, గోవుల దాణాను విస్మరించినట్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మృతి చెందినట్లు- నిరాధారమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. శ్రీ బి. కరుణాకర్ రెడ్డికి నిజంగా గోవుల మీద ఆందోళన వుంటే వారి పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయలేదన్నారు. టిటిడి గోశాలకు కొత్తగా డైరెక్టర్ వచ్చాక ఈ అవకతవకలు, అక్రమాలు, నిర్లక్ష్యం తదితర అంశాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. గతంలో దళారులకు అడ్డాగా మారిన టిటిడిని , ఇపుడు దళారులపై పూర్తిగా కట్టడి చేసి చర్యలు చేపట్టామన్నారు.

గత జూన్ నుండి టిటిడిలో అన్నప్రసాదం మరియు శ్రీవారి ప్రసాదాల రుచిని పెంచడం, లడ్డూ నాణ్యత, సేవలలో పారదర్శకత, దర్శన టిక్కెట్లు, వసతి, దళారులను కట్టడిచేయడం, టిటిడి ఐటీ- విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. టిటిడి ఐటీ- విభాగంలో అనర్హుని ఐటీ- జీఎంగా చీఫ్ ఇంజనీర్ ర్యాంక్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా నియమించారని, అక్రమ నియామకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత జూన్ నెలకు ముందు శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాదారులపై చర్యలు చేపట్టి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టామన్నారు. అదేవిధంగా శ్రీవారి అన్నప్రసాదాల తయారీకి సేంద్రీయ ఉత్పత్తులను విరాళంగా ఇచ్చే పేరుతో, దాతలు రూ. 5 కోట్ల విలువైన కల్తీ సేంద్రీయ ఉత్పత్తులను సరఫరా చేసినందుకు, దాదాపు రూ. 25 కోట్ల వరకు దాతలకు టిటిడిలో పలు ప్రివిలేజెస్ కల్పిస్తూ పాస్ పుస్తకాల ప్రయోజనాన్ని పొందేలా నిర్ణయాలు తీసుకున్నారని, నిబంధనల ప్రకారం ఇలాంటి విరాళాలకు ఎలాంటి ప్రత్యేక హక్కులు లేకున్నా ప్రివిలేజ్డ్ పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. ఇలాంటి అక్రమాలను తాము రద్దు చేశామని ఈవో మీడియా ముందు చెప్పారు. ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని, భక్తుల మనోభావాలు కాపాడటానికి కట్టు-బడి ఉన్నామని, ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రస్తుతం అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ సమావేశంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

హైదరాబాద్:కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ. 12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.



అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.

అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ. 10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ-పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ. 12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ. 12 లక్షలు కాదుకదా రూ. 12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ. 6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ. 6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు..

ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ. 10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ. 5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ. 2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ. 16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# బాణా సంచా పేలుడు మృతులకు పోస్ట్ మార్టమ్

అనకాపల్లి: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కై-లాసపట్నంలో బాణసంచా పేలుడు ఘటనలో మృతదేహాలను బంధువులకు అందచేశారు. అంతకు ముందు వాటికి పోస్టుమార్టం పూర్తయ్యింది. నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఆరు, అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో రెండు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. ఇక, ఈ ప్రమాదంలో క్షతగాత్రులకు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన 8 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుల్లో ఇద్దరికి నర్సీపట్నం ఆసుపత్రిలో, నలుగురికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రికి తరలించారు. కైలాసపట్నం బాణసంచా పరిశ్రమ వద్ద అగ్నిమాపక సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఇంకా ఏమైనా బాణసంచా సామగ్రి మిగిలిపోయిందేమోనని పరిశీలించారు. అక్కడక్కడ చిన్నగా వస్తున్న పొగలను సిబ్బంది ఆర్పారు. మిగిలిపోయిన బాణసంచాను భూమిలో పాతిపెట్టేందుకు ఏర్పాట్లు- చేశారు.



# కృష్ణానది లంకభూముల్లో స్పోర్ట్స్ సిటీ

**విజయవాడ:** కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తోంది. ఇబ్రహీంపట్నంను ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఇతర అధికారులు పరిశీలించారు. కృష్ణా నదిలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెదలంక, చిన లంకలో ఉన్న లంకభూములు పరిశీలించారు. మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలినడకన తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని.. ఇప్పటికే 3 వేల మంది కార్మికులు,500 మెషీన్లు పనులు చేస్తున్నాయన్నారు. ఈ నెలాఖరుకు సుమారు 15 వేల మంది కార్మికులు రోజువారీ పనుల్లో పాల్గొంటారని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ- ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పినట్లు వెల్లడించారు. దీని కోసం 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని.. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు- స్పష్టం చేశారు. జలవనరుల శాఖ అధికారులు, కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నెలరోజుల్లోగా కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని.. కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలతోపాటు స్థానిక నేతలు కోరుతున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని సీఎం చంద్రబాబు సైతం చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకోసం 2 వేల ఎకరాల భూమి అవసరమవుతోందని పేర్కొన్నారు. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై కమిటీ- ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకోసం.. జల వనరుల శాఖ అధికారులు, కలెక్టర్‌తోపాటు- ఇతర ఉన్నతాధికారులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కమిటీ- నెలరోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ కమిటీ- ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు- చేయాలనీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. ఆ క్రమంలో ఇబ్రహీంపటణాన్ని ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను పరిశీలించాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా కోరారు. ఈ నేపథ్యంలో వారి కోరిక మేరకు కృష్ణా నదిలో ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెద లంక, చిన లంకలో ఉన్న లంక భూములను జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, ఇతర అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అయితే మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలి నడకన మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, బోండా ఉమాతోపాటు ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడారు. ఇకపోతే రాజధాని అమరావతి నిర్మాణపు పనులు ఊపందు కొంటున్నాయని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. అందుకోసం ఇప్పటికే 3 వేల మంది కార్మికులు, 500 మెషీన్లు పనులు చేస్తున్నాయని ఆయన వివరించారు. ఏప్రిల్ మాసాంతం నుంచి సుమార 15 వేల మంది రోజు వారీ పనుల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు.



# అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక



స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.

అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు.

# పర్యావరణ విధ్వంలో
# కాంగ్రెస్ బిజీ




రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# బద్వేల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళులు అర్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల .నరసింహ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్మించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసి రెడ్డి గారు ముఖ్యఅతిథిగా విచ్చే యడం జరిగింది. అనంతరం డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భావి భారత పౌరుల కోసం, సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త గొప్ప రాజకీయ నేత గొప్ప సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అని భారతదేశ ప్రభుత్వం భారతరత్న అవార్డు కూడా అందజేయడం జరిగిందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై అచ్యుతరాజు, బద్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, జయరాం, అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కెసిఆర్ ముందు చూపు వల్లే తెలంగాణ ఏర్పడింది:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్?
ఇంట్రెస్టింగ్ కామెంట్, పంజాగుట్ట లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్ పంజాగుట్ట సర్కిల్?కి అంబేద్కర్ పేరు పెట్టేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పడిందన్నా రు. ఆ మహనీయుడి భారీ విగ్రహాన్ని ఆయన జయంతి రోజునే ఆవిష్కరించుకోవటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.
సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఘనత కేసీఆర్ దక్కిందన్న మాజీ మంత్రి తారకరామారావు. పార్లమెంట్?కి సైతం అంబేద్కర్ పేరు పెట్టేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి నాయకత్వం లో భారత దేశంలోనే అతి పెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని మన ఖైరతాబాద్ నియోజక వర్గంలోనే ఏర్పాటు చేయడం చాలా గర్వకారణంగా ఉంది. 125 ఫీట్ల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర సచివాలయంలో కూర్చున్న వారికి రాబోయే దశాబ్దాలు, శతాబ్దాల పాటు దిశానిర్దేశం చేసే విధంగా అక్కడ అద్భుతమైన విగ్రహాన్ని నెలకొల్పాము.
అంబేద్కర్ ప్రవచించిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే దానిని ఒంట.పట్టించుకొని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ అడుగడుగునా తెలంగాణ రాష్ట్ర ఆవిశ్య కత వివరిస్తూ, బోధిస్తూ ఎక్కడైనా తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగినా పోరాడుతూ. అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి ఆయన రాసిన ఆర్టికల్-3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు.

# తిరుమలేశుని సేవలో అన్నా కొణిదల

తిరుమల, ఉదయం న్యూస్



కుమారుడు మార్క్ శంకర్ పేరిట నిత్యాన్నదానానికి 17 లక్షల విరాళం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదల దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోని ప్రవేశించి శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అన్నా కొణిదల వేద పండితులు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద హారతులు ఇచ్చారు. స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.
స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన అన్నా కొణిదల.
స్వామి వారి దర్శనానంతరం ఉదయం 10 గంటల సమయంలో అన్నా కొణిదల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. కుమారుడు కొణిదల మార్క్ శంకర్ పేరిట 17 లక్షలు విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సీఐ దస్తగిరి బాబు

ఉదయం న్యూస్ శిరివెళ్ల



నంద్యాల : శిరివెళ్ళ నూతన సీఐ గా దస్తగిరి బాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వంశీధర్ ను వీఆర్ కు పంపడంతో ఆ స్థానంలో నూతన సీఐ గా దస్తగిరి బాబు ను ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా , గుట్కా , పేకాట , ఇసుక , రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐ పీరయ్య , స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# టిడిపి కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఉదయం న్యూస్ చాగలమర్రి



చాగలమర్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.
రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ గారు భారతదేశానికి అందించిన పలు సేవలు గురించి గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి సి స్టేట్ ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు,సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్బాషా, .భాస్కర్ రెడ్డి, బాల దస్తగిరి, టైలర్ చోటు, కింగ్ హుస్సేన్, ఫారుక్, మహబూబ్ పిరా, సురేంద్ర, వీర మహేంద్ర చారి, మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి: రేగంటి దేవానంద్

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మాల ఉద్యోగులు సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు రేగంటి దేవానంద్ అన్నారు.
సోమవారం శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఆవరణలో గల ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ని మాల ఉద్యోగులు సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు రేగంటి దేవానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. అంబేద్కర్ విగ్రహం కు గజమాల దారణ చేసి,పూజ కార్యక్రమం లు నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత రత్న అంబేద్కర్ ప్రపంచ మేధావి గా పేరు పోంది తన సర్వస్వం బడుగు బలహీన వర్గాలకు తన జీవితం ను ధారపోసిన త్యాగమూర్తి అని, ప్రజలు కోసం తన కుటుంబాన్ని కూడా లెక్క చేయకుండా పోరాటాలు ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల కోసం ప్రాకులాడిన పోరాట యోధుడు అని కోనియాడారు. మాల ఉద్యోగులు సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు రేగంటి దేవానంద్ మాట్లాడుతూ... దళితులకే కాకుండా మహిళా మూర్తులకు ఓటుహక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన 134 వ జయంతి ని ఉద్యోగులు సంఘం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అంటూ....1) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చోరవ తీసుకొని అంబేద్కర్ జయంతి రోజున ఆంధ్రప్రదేశ్ లో వైన్ షాపులు మూయించి మద్య నిషేధం విధించాలని (గాంధీ జయంతి వలే)
2) ప్రధాన మంత్రి గారి దృష్టి కి తీసుకొని వెళ్ళి భారత కరెన్సీ నోట్లు పై అంబేద్కర్ ఫోటో తో ముద్రించే విధంగా చూడాలని కోరారు. అలాగే అంబేద్కర్ ప్రపంచ మేధావి గా గుర్తింపు పోందడం వెనుక అతడి సతీమణి మాత రమాబాయి త్యాగం ఎంతో ఉందని ,ఆమె కష్టం గుర్తించి ఫిబ్రవరి 7 రమాబాయి జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగులు సంక్షేమ సంఘం మహిళా ప్రతినిది అమరావతి,తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు వెంకట రమణ,ట్రెజరర్ వెంకటయ్య,, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెంగయ్య, శ్రీ రాములు,రాంబాబు, రమణయ్య గుణశేఖర్, జగదీష్, హరితదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపుతో జీవితానికే వెలుగు..

రాయచోటి ,ఏప్రిల్ 14: (ఉదయం ప్రతినిధి



కంటి చూపుతో జీవితానికే వెలుగు ప్రసాదిస్తుందని శ్రీ సిటీ డైరెక్టర్ పి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలోని మోటకట్ల లో నిర్వహించిన ఉచిత వైద్య కంటి శిబిరం విజయవంతం అయింది.
తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మోటకట్ల ఆలయాల వ్యవస్థాపకులు కీ శే పివి సుబ్బారెడ్డి,కీ శేవాసుదేవమ్మ ల కుమారుల ఆధ్వర్యంలో మోటకట్ల గ్రామం వంగిమల్ల వాండ్లపల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఉచిత వైద్య శిబిరం నిర్వహించి కంటి పరీక్షలు ఉచితంగా చేశారు.
పేదలకు కంటి చూపును ప్రసాదించడం వారి జీవితానికే వెలుగునివ్వడం అని విశ్రాంత డి ఎస్ పి వెంకటనాథ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ రామచంద్రారెడ్డి, అమర నాథ రెడ్డి లు అన్నారు.ఆదివారం సంబేపల్లే మండలంలోని మోటకట్ల గ్రామంలోని వంగిమల్ల వాండ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలవుల సుబ్బారెడ్డి, వాసుదేవమ్మ దంపతుల స్మారకార్థం తిరుపతి ఎస్వి అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించారు. విశ్రాంత డి ఎస్ పి వెంకటనాథ రెడ్డి, శ్రీ సిటీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, అమర నాథ రెడ్డి లు మాట్లాడుతూ ఎస్వి అరవింద్ కంటి ఆసుపత్రి ఎందరో అభాగ్యులకు కంటిచూపునివ్వడం ఆనంద దాయకమన్నారు. మోటకట్లలో పి వి సుబ్బారెడ్డి, వాసుదేవమ్మల జ్ఞాపకార్థం ఇప్పటికీ మూడు సార్లు కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తుండడం ఆనందంగా వుందన్నారు. మారుమూల గ్రామాల్లో ఉచిత క్యాంపు నిర్వహించి పేదలకు కంటిచూపు ఇవ్వడం గొప్ప సేవా కార్యక్రమంగా తాము భావించామన్నారు.కార్పొరేట్ కంటి వైద్యాన్ని ఉచితంగా పేదలకు అందించి వారికి సేవ చేస్తుండడం మహాభాగ్యంగా వుందన్నారు.శ్రీ వెంకటేశ్వర అరవింద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆకాంక్ష లు మరియు 12 మంది వైద్య సిబ్బంది 132 మందికి పరీక్షలను నిర్వహించారు. 40 మందిని కంటి ఆపరేషన్లుకు ఎంపిక చేశారు. వీరిని తిరుపతి అరవింద్ హాస్పిటల్ కు ఉచితంగా చేర్చి అక్కడ ఆపరేషన్ ఉచితంగా చేసి మంగళవారం వారి స్వగ్రామాలకు ఎటువంటి ఖర్చులు లేకుండా చేర్చడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి..

రాయచోటి, ఏప్రిల్ 14:(ఉదయం ప్రతినిధి)



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు.
సోమవారం ఉదయం రాయచోటి మాసాపేట లోని సాయి శుభ కళ్యాణ మండపం లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మాండవ్య నది బ్రిడ్జి మీద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు, పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.
కార్యక్రమంలో ముందుగా. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు తదితరులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్... రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. అంబేద్కర్ ఒక గొప్ప రచయిత, అనర్గళంగా మాట్లాడగలిగే ఒక వక్త, ఒక తత్వవేత్త, స్త్రీల హక్కుల కోసం పోరాడిన స్త్రీవాది, గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు. అంబేద్కర్ పేరు వినగానే మనకు గుర్తుకొచ్చేది రాజ్యాంగమని, సుమారు రెండు సంవత్సరాల 11 నెలల సమయం తీసుకుని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించుకున్నామని, 1950 జనవరి 26 నుండి మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమంగా అమలయ్యే రాజ్యాంగం అని పేర్కొన్నారు. 1940 నుండి ఎన్నో దేశాలు స్వాతంత్రం పొంది రాజ్యాంగాలను రూపొందించుకున్నప్పటికీ వారి రాజ్యాంగాలు సరిగా అమలు అవ్వలేదని, మన భారతదేశ రాజ్యాంగం అద్భుతంగా అమలు అవడానికి ముఖ్య కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో సాంఘిక దురాచారమైన అంటరానితనానికి వ్యతిరేకంగా మెహర్ సత్యాగ్రహాన్ని ప్రారంభించి విజయవంతం అయ్యారని పేర్కొన్నారు. దళితులు మరియు వెనుకబడిన వర్గాల వారిపట్ల చూపించే అంటరానితనానికి చెలించిపోయి రాజ్యాంగంలో వారి హక్కులను కాపాడేందుకు ఎన్నో అంశాలు చేకూర్చాలని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. 1947 వరకు అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలలో స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు కల్పించలేదని అంబేద్కర్ రాజ్యాంగం లో స్త్రీలకు సమాన హక్కులు కల్పిస్తూ ఓటు వేసే హక్కును కల్పించారని పేర్కొన్నారు. విద్యతోనే సమానత్వాన్ని సాధించగలమని ఆయన ఎన్నో సంవత్సరాల క్రితమే పేర్కొన్నారన్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో ఆయన పీహెచ్డీ పట్టా పొందాలని భారత దేశ రిజర్వ్ బ్యాంక్ ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అన్నారు. ప్రస్తుతం ఝూర?ండ్ లోని దామోదర్ ప్రాజెక్టు, హిరాకుడ్ డ్యామ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించి భారతదేశ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికారన్నారు. దామోదర్ ప్రాజెక్టు మరియు హిరాకుడ్ డ్యాం ప్రాజెక్టుల వల్లనే బీహార్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఒక మాటలో చెప్పాలంటే ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ. బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశాలలో పెద్ద చదువులు చదివి చదివినప్పటికీ అంటరాని స్థలానికి గురయ్యారన్నారు. మహాత్మా గాంధీతో పోరాడి బలహీన వర్గాలకు పూనా అగ్రిమెంట్ ద్వారా రిజర్వేషన్ సాధించగలిగారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాడి సాధించిన రిజర్వేషన్లు లేకపోతే బలహీన వర్గాలకు న్యాయం జరిగేది కాదని పేర్కొన్నారు. ఆయన బుద్ధిజాన్ని స్వీకరించి ప్రజలలో సమానత్వాన్ని పెంపొందించేలా చేసేందుకు కృషి చేశారు. కుల వివక్ష పూర్తిగా పోలేదని, కుల వివక్షను పూర్తిగా రూపుమాపాలని, దానికి అందరం కృషి చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ను కీర్తించుకోవడం మాత్రమే కాదు సమాజంలోని కుల వివక్షను పూర్తిగా రూపు మాపినప్పుడే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్రబాబు మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయి అంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,
కేవలం ఎస్సీలు మరియు ఎస్టీల కు మాత్రమే ఆయన రిజర్వేషన్లను కల్పించలేదని, వెనుకబడిన కులాలు, అగ్రకులాలలో వెనుకబాటు తన.

# ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




ఆళ్లగడ్డ: ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ తాలూకా కార్యాలయం నందు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మార్గ నిర్దేశకుడు, భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ శ్రీ ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ పుల్లారెడ్డి గారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ సమానత్వం సామరస్యంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ గారి రాజ్యాంగ ద్వారానే సాధ్యమైందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆయన సూచించిన మార్గాలను అన్వేషిస్తూ సోదరభావంతో జీవించాలని కోరారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకే కాక ప్రతి ఒక్కరికి ఆయన ఎంతో మేలు చేశాడని కొనియాడారు .
ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు శ్రీ జున్ను ప్రసాద్ రెడ్డి గారు టౌన్ ఇంచార్జ్ ఎమ్మెస్ మహబూబ్ బాషా గారు సిరివెళ్ల మండల నాయకులు పెసరాయి చాంద్ బాషా, వీరారెడ్డి పల్లె బాలయ్య, చాగలమరి మండలం నాయకులు రాంపల్లి రామకృష్ణ ,దాదిరా మిరెడ్డి ,తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దాలు రత్నమయ్య మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# బద్వేల్‌లో అగ్నిమాపక వారోత్సవాలు

**అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన - ఆర్టీసీ డిఎం నిరంజన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పలువురు అధికారులు**

బద్వేలు ఉదయం ప్రతినిధి



అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం బద్వేల్ లో అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టిసి డిపో మేనేజర్ నిరంజన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు హాజరై ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా వేసవికాలంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తూ ఉంటాయని ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే నిర్లక్ష్యం వహించకుండా స్థానిక అగ్నిమాపక సిబ్బంది కార్యాలయానికి ఫోన్ చేస్తే ప్రమాదాలను అరికట్టేందుకు సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటారన్నారు, అగ్ని ప్రమాదాలపై ప్రతి సంవత్సరం వారోత్సవాలను నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందన్నారు, అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, గతంలో అగ్ని ప్రమాదంలో అమరులైన పలువురికి వారు నివాళు లర్పించారు, అనంతరం అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన పలు రకాల పరికరాలను వారు పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ యం, చంద్రుడు లీడింగ్ ఫైర్ మెన్స్ బి, సుధాకర్, టి, హరికృష్ణ, డ్రైవర్ ఆపరేటర్ జి,చెన్నయ్య,ప్రభాకర్ రావు, ఫైర్ మాన్స్ ఎం కృష్ణా నాయక్, కె,శ్రీనివాసుల రెడ్డి, పి సిద్దేశ్వర, పీ, పుల్లయ్య, హొంగార్డులు యు, బాలయ్య, షేక్ ఆసిము, ఎస్ రాజు, యం,రాజశేఖర్, మరియు క్లాస్ వన్ కాంట్రాక్టర్ బీరం విశ్వనాథరెడ్డి, అచ్చుకాల రాజశేఖర్ (బోర్ రాజా) కానిస్టేబుల్ శేఖర్, శ్రీనివాసులు, సాఫ్ట్వేర్ నాలి శ్రీనివాసులు, బాలిరెడ్డి, తోపాటు పలువురు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి...గ్రామసభలు

**ప్రజలకు మేలు చేయడమే గ్రామ సభ యొక్క ప్రథమ ఉద్దేశం**

కౌతాళం ఉదయం న్యూస్



: కాలనీలో తగు సమస్యలు పరిష్కారానికి గ్రామసభలు ఎంతో దోహదపడతాయని ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకుని రావాలని సర్పంచ్ పాల్ దినకర్ మరియు పంచాయతీ కార్యదర్శి ప్రకాశం పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి సమక్షంలో "గ్రామసభను "ఏర్పాటు చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సభలో ప్రజల తమ తమ సమస్యలను సభ ద్వారా తెలపడం జరిగింది. అలాగే సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటామని తెలియజేయడం జరిగింది. అలాగే పంచాయతీ కార్యదర్శి జి . ప్రకాశమ్ వారు మాట్లాడుతూ ప్రజలకు శానిటేషన్ మరియు నీటి సమస్య మరియు వీధిలైట్లు తగు సమస్యలు వస్తే మాకు తెలియజేయండి. తగు సమస్యకు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటామని సభ ద్వారా ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రామక్రిష్ణ,యాలీ కశిం, మరియు జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, శానిటరీ మేస్త్రి సుబ్రహ్మణ్యం ,సచివాలయం వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రీపతి మాణి , పంచాయతీ సిబ్బందీ, వివిధ వార్డుల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ కూటమి నాయకులు

కౌతాళం ఉదయం న్యూస్::



భారతీయ గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే వ్యక్తి శాస్త్రవేత్తగా రాజకీయవేత్తగా న్యాయవాదిగా సంఘసంస్కర్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహా కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాజబాబు ముస్లిం మైనారిటీ కార్యదర్శి రహిమాన్ సిద్దు రేవన్న బిజెపి నాయకులు రామచంద్ర, విజయ్ జనసేన నాయకులు రాంబాబు కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూన్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగాఅంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటోంది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రహిమాన్ రేవన్న,సిద్దు, జనసేన నాయకులు రాంబాబు, బిజెపి పార్టీ నాయకులు రామచంద్ర విజయ్, కార్యకర్తలు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసింది మనం.....మళ్ళీ అభివృద్ధి కొనసాగించేది మనమే.

ఉదయం న్యూస్ వనపర్తి.



చారిత్రాత్మక రజతోత్సవ సభకు రావడం మన బాధ్యత. వనపర్తి పట్టణ,మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .

ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సన్నాహక సమావేశం(పట్టణ,మండల)ఈరోజు నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.

డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ఆర్టికల్3 వలన తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అని అనాడు అంబేద్కర్ ప్రతిపాదించడం కారణం అని అన్నారు. వార్డుల నుండి గ్రామాలనుండి ఒక ప్రభంజనంలాగా,పండుగలా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు విసిగి ఉన్నారని వారికి అండగా నిలవడం నాయకుల బాధ్యత అని అన్నారు. రజతోత్సవ సన్నాహక సమావేశం కోసం తరలివచ్చే వారి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పెద్ద ఎత్తున సన్నాహక సమావేశాలకు అన్ని మండలాలో అనూహ్య స్పందన లభించిందని ఈ ఉత్సాహం స్థానిక సంస్థల ఎన్నికల వరకు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి,ఆవుల. రమేష్,మాణిక్యం, కురుమూర్తి యాదవ్,విజయ్ కుమార్,నందిమల్ల. అశోక్,బుజాల.వెంకటేశ్వర్ రెడ్డి ,బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, కంచె.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్,ఇమ్రాన్, సయ్యద్.జమీల్, ముద్దుసార్, ఎం.డి.గౌస్ సూర్యవంశం.గిరి,మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి,భాను ప్రకాశ్ రావు,రవిప్రకాష్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,ధర్మా నాయక్,శ్యాం,గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

ఉదయం న్యూస్ వనపర్తి



భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక ప్రముఖ భారతీయ న్యాయవాది భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో సోమవారం రోజు అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూరాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ (1891%-%1956) ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త మరియు అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు. దళిత కుటుంబంలో జన్మించిన ఆయన తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ విద్యను అభ్యసించడానికి అపారమైన అడ్డంకులను అధిగమించి, కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి డిగ్రీలను సంపాదించారు. అంబేద్కర్ తన జీవితాన్ని కుల అసమానతలపై పోరాడటానికి, దళితుల హక్కుల కోసం వాదించడానికి మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేయడానికి అంకితం చేశారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క సూత్రాలను పొందుపరచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1956లో, కుల సోపానక్రమాన్ని తిరస్కరించడానికి బౌద్ధమతాన్ని స్వీకరించారు, లక్షలాది మంది తన మార్గాన్ని అనుసరించడానికి ప్రేరణనిచ్చారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయనను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనసాగిస్తాం అని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో ఎమ్మార్వో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## భావితరాలకు స్ఫూర్తి స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్

ఉదయం న్యూస్ వనపర్తి




జిల్లా పోలీసు కార్యాలయంలో డా "బి ఆర్, అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించిన ఎస్పీ:భావితరాలకు డా" అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ డా, బి ఆర్,అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారుబడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ గారు అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుంబిగించి దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, శిక్షణ ఎస్సైలు, జిల్లాపోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటాన్ని పూలువేసి నివాళులర్పించారు.

## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి




చాగలమర్రి పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చాగలమర్రి పి ఆర్ టి యు సభ్యులందరూ కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ బొడ్డు రవీంద్రారెడ్డి, మండల అధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయ రెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ మూర్తి, రషీద్ అహ్మద్ ఖాన్, జిల్లా నాయకులు ఓబుళపతి, సుబ్బరాయుడు, రవి, ప్రకాష్ రెడ్డి, దాదా పీర్, నబీ సాహెబ్, షరీఫ్, జైలవుద్దీన్, శివరామకృష్ణ, భాస్కర్ రెడ్డి, లక్ష్మయ్య, సురేష్ బాబు, శివరామచంద్రన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ - ఇంచార్జి దద్దాల

**భారత రాజ్యాంగ రూపశిల్పి,దళిత, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు.**

ఉదయం, కనిగిరి - ప్రతినిధి




అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఒంగోలు బస్టాండ్ లోని విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలిసి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప దార్శనికుడని, దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.అట్టడగుడు, పేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు.అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శనీయం కావాలన్నారు.ఇలాంటి మేధావి మన దేశంలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. అంబేద్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారని,నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్ గారిపై గౌరవాన్ని ఇనుమడింపచేస్తూ భావి తరాలకు గుర్తుండేలా విజయవాడలో జగనన్న ప్రభుత్వం 206 అడుగుల స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌ను ఏర్పాటు చేయడం రాష్ట్రానికే కాదు, దేశానికీ తలమానికమని, ఆయన స్ఫూర్తితో జగనన్న సంక్షేమ పాలన సాగిందని ఇంచార్జి దద్దాల నారాయణ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణ రెడ్డి,అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,దంతులూరి ప్రకాశం,పెరుగు. మురళికృష్ణ,చింతగుంట్ల. సాల్మన్ రాజ్,రాచపూడి మాణిక్యాలరావు, పోలు జయరామి రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,వైఎం సరిత,పులి శాంతి,తమ్మినేని సుజాత,కటికల వెంకటరత్నం,ఆవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి కామిశెట్టి దీప, ఎ.నాగమణి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,ఆవుల కృష్ణారెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,పోలక సిద్దారెడ్డి,పులి శ్రీనివాసులు రెడ్డి,షేక్ లతీఫ్,సయ్యద్ ఖాలాక్,రమణారెడ్డి,చింతం శ్రీనివాసులు,నరాల కొండారెడ్డి, షేక్ జిలాని,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,తూము వెంకట కృష్ణారెడ్డి,దాసరి మాల్యాద్రి, రామనబోయినశ్రీనివాసులు,మితికెల గురవయ్య,భువనగిరి వెంకటయ్య, షేక్ రహీం, అమరనాథ్ రెడ్డి,శ్రీరామ సతీష్,షేక్ నాయబ్ రసూల్,గూడూరి అబ్రహం లింకన్,యర్రబల్లి దేవరాజ్,ఎరువా వెంకటేశ్వర రెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి,మాదాల వెంకటేశ్వర రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,శ్యామల సాంబిరెడ్డి,దాసరి మాల్యాద్రి,తాతపూడి శ్యాం,ఏకుల సుబ్బారెడ్డి, ఎల్ నరసింహ రెడ్డి,గూడూరి అనిల్ బాబు,మూలే గోవింద రెడ్డి,తడికమళ్ళ వెంకటేశ్వర్లు,భూమిరెడ్డి కొండారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,చింతగుంట్ల కిషోర్ బాబు,దానయ్య,బలసాని యెహోశివా,బలసాని సన్నీ, పలుకూరి భాస్కర్,షేక్ రహిమాన్, మడతల వెంకటేశ్వర రెడ్డి,షేక్ ఖాసీంవలి, ఖాదర్ జిలాని,షేక్ మున్నా,గుదే బాలకృష్ణ,గుదే శ్రీను,గుదే రామసుబ్బయ్య,గుదే నాగేష్,పరిమి బ్రహ్మయ్య,గుదే రమణయ్య,ఏనుగంటి వెంకటేశ్వర్లు,గుదే మాలకొండయ్య, మల్లెబోయిన చిన్నయ్య,నాలి రవి,పి.రణధీర్ రెడ్డి,గుదే రామయ్య,వై.సౌర్య,షేక్ నాయబ్ రసూల్,దర్శి ఫణి కుమార్,బాలిరెడ్డి, షేక్ నాగూర్ వలి,మురళి యాదవ్,చైతన్య రెడ్డి,అంజి, ఫనింద్ర,మోహన్,బలసాని బేబీ రాజ్,బలసాని సుకుమార్,కంటూ కేశవ,ఈర్ల శ్రీను,షేక్ షకీలా, సుస్మిత,భారతి,మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలి



## ఆస్పత్రి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్

**కర్నూలు, ఏప్రిల్ 14:ఉదయం న్యూస్:**

కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు..ఆస్పత్రిలో రోగుల కందించే అన్ని సేవలు ఆన్లైన్ అయ్యే విధంగా కంప్యూటరైజ్డ్ చేయాలని మంత్రి ఆదేశించారు.. ఇండెంట్స్ ఇంకా మాన్యువల్ గా ఉంటున్నాయని, ఏదీ ఆఫ్ లైన్ లో ఉండకూడదని, ప్రతి ఒక్క సేవ ఆన్లైన్ చేయాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు..ఆస్పత్రిలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి %ఖుజూఎంఅఎుఎ% అధికారులను ఆదేశించారు. అత్యవసర విభాగాలకు సంబంధించిన నిర్వహణ పనులన్నీ కాంప్రహెన్సివ్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ (%జవీజ%) కింద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిఫ్టులు, జనరేటర్లు తదితర పనులన్నీ సీఎంసి కిందకు తీసుకోవాలని మంత్రి సూచించారు..ఏ పరికరాలైనా (%జవీజ%) కింద ఉండే విధంగా కొటేషన్ లు తీసుకోవాలని, తద్వారా నిర్వహణ బాగుంటుందని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో 24 గంటలు పవర్ ఉండేలా, కరెంట్ పోయిన వెంటనే కరెంట్ వచ్చే విధంగా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో సూచిక బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ రెండింటిలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.. హాస్పిటల్లో ఒక బ్లాక్ నుంచి ఇంకో బ్లాక్ వెళ్లేటప్పుడు, అస్తవ్యస్తంగా లేకుండా, ఒక క్రమ పద్ధతిలో ఉండే విధంగా డిమార్కేషన్ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు..ఆస్పత్రి లో పందుల బెడద పై చర్యలు తీసుకోవాలని, ఇంతకుముందే పోలీస్ అధికారులను ఆదేశించామని, సంబంధించిన వారిని పిలిపించి మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీస్ అధికారిని ఆదేశించారు..ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు హాస్పిటాలిటీ కూడా బాగుండాలని, రోగులను రిసీవ్ చేసుకోవడం, వారిని గైడ్ చేయడం వంటి సేవలను అందించేందుకు ఇందుకోసం మెడికల్ స్టూడెంట్స్ సహకారం తీసుకోవాలని మంత్రి సూచించారు.. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తరచూ ఆసుపత్రిని సందర్శించి, రోగుల వైద్య సౌకర్యాలు, వసతుల కల్పన పై దృష్టి పెట్టి, వైద్యాధికారులకు తగిన సూచనలు చేయాలని మంత్రి సూచించారు..హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, ఇతర వైద్యుల పోస్టులను వేగవంతంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. సెప్టెంబర్ లోపు ఆసుపత్రిలో వైద్య సేవలన్నీ ఆన్లైన్ కావాలన్నారు.. సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ నిర్వహణ కు సంబంధించి ఔట్ సోర్సింగ్ లో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఆస్పత్రికి సంబంధించిన సివిల్, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేయాలని ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిర్వహణ పనులను నిర్వహించేందుకు ప్రతి రెండు బ్లాక్ లకు ఒక ఎలక్ట్రీషియన్ ను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్ పాడు కాకుండా ప్రొటెక్షన్ కవర్ ను ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వంద ఎకరాల్లో ఆస్పత్రి ఉన్నా పార్కింగ్ ఏర్పాటు చేసుకోలేకపోతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.. 5,6 తరగతులుగా విభజించి పార్కింగ్ ను క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆసుపత్రిలో సరైన పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల, ఆసుపత్రి బయట ట్రాఫిక్ తగ్గిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు..అలాగే ఆస్పత్రి కి మరో గేటు ఏర్పాటు ఏర్పాటు విషయంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. ఆసుపత్రి సూపరిండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు కమిటీ గా ఏర్పడి ఆస్పత్రి గేటు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. స్ట్రెచర్ బాయ్స్, ఆస్పత్రిలో మ్యాన్ పవర్ నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని %ణవీజు%

ని కోరారు.. ఆసుపత్రిలో విశ్రాం సదన్ ఏర్పాటుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ముందుకు వచ్చిందని, సి ఎస్ ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని, ఈ ఐదు సంవత్సరాలు ఆసుపత్రి అభివృద్ధి కి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఆసుపత్రిలో పాముకాటు, కుక్క కాటుకు మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**కర్నూలు ఏప్రిల్ 14:ఉదయం న్యూస్:**

-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతుడు అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.మంత్రి టీజీ భరత్ గారు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు. అందుకొరకే జన్మించి వంద సంవత్సరాలు పూర్తి అయిన బిఆర్ అంబేద్కర్ గారిని ఇప్పుడు కూడా మనం స్మరించుకుంటు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం లో రాజ్యాంగం లోని విధివిధానాలను సక్రమంగా అమలు పరుస్తోందని మంత్రి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి అని మంత్రి అన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏఆశయాలతో అయితే రాజ్యాంగ పీఠికను వ్రాశారో అందులో భాగంగా మాలాంటి సామాన్యులు కూడా బడుగు బలహీన వర్గాల కు చెందిన వారం రాజకీయపరంగా చైతన్యవంతులమై చట్ట సభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతును అక్కడ వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఇదంతా కేవలం బిఆర్ అంబేద్కర్ గారు ఏ ఆశయముతో అయితే రాశారో అందులో భాగమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. మా వెనుక ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని గౌరవించుకుంటు, ఆహక్కులను పొందుతూ సమ సమాజ స్థాపన లక్ష్యంగానే ముందుకు సాగాలన్నారు, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ సంవత్సరం రాజ్యాంగ ఉత్సవాలను కూడా పాటించాలని పార్లమెంటులో చెప్పారని అంటే ఇది రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు.

# మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష తేదీలో మార్పు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



ఏ.పీ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చేరెందుకు ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 20వ తేదీ పరీక్ష ఉండగా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని 21వ తేదీ కి ప్రభుత్వం మార్పు చేసిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మర్యాదాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని పరీక్ష రోజు సరైన సమయానికి హాల్ టికెట్ తో హాజరుకావాలని హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవడానికి www.cse.ap.gov.in% æ< http://apms.apcfss.in అనే వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా బేతంచర్ల పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బేతంచెర్ల, ఉదయం న్యూస్:**

బేతంచర్ల పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంల్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలు ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు ర్యాలీగా వచ్చి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి అట్టడుగు వర్గాన్ని బలోపేతం చేయడానికి అదే విధంగా అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

# పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నాం.

## టిడిఆర్ బాండ్లు అందజేసిన కమిషనర్ ఎన్.మౌర్య

**ఉదయం న్యూస్:**



నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 22 మందికి సోమవారం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆన్లైన్ చేయించడం కోసం మేళా నిర్వహిస్తున్నామని అన్నారు 95శాతం ఆన్లైన్ చేశామని, కోర్టు కేసులు, ప్రభుత్వ, టిటిడి భూములు, 22 ఏ కింద ఉన్నవి మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఐదు బాండ్లు ఇచ్చామని, సోమవారం 22 టిడిఆర్ బాండ్లు లబ్దిదారులకు స్వయంగా అందజేశామని అన్నారు. ఖాళీ జాగాలకు లొకాలిటీ వాల్యూ ప్రకారం గుర్తించామని అన్నారు. టిడిఆర్ బాండ్ల కమిటీ సమావేశమై 96 మందికి ప్రీ అప్రూవల్ తీసుకుని అర్హత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇస్తే తరువాత బాండ్లు అందజేస్తామని అన్నారు. వీరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆర్.డి, విజయభాస్కర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించండి

## రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించండి

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

## ఆసుపత్రికి అవసరమైన పరికరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, ఏప్రిల్ 13:-ఉదయం న్యూస్:**



ప్రతిరోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 1500 రోగులు వస్తుంటారని వచ్చే రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు సి.శ్రీదేవి, శ్రీరామమూర్తి, శివశంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఏ. శ్రీదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 1500 రోగులు వస్తుంటారని వచ్చే రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు ఉండడంతో పాటు డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, త్రాగునీటి వసతి, మౌలిక సదుపాయాల మరమ్మతులను హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధుల నుండి వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పటినుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి అవసరమైన పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించి అవసరమైన నిధులు సమకూర్చుకొని అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.
ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్లు అందరూ కూడా అందుబాటులో ఉండి పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గుర్తింపు తీసుకురావాలన్నారు. ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొంటూ కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. రహదారి ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి అందించేందుకు క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని మంత్రి ఆదేశించారు. గతంలో పెండింగ్ ఉన్న ఎలక్ట్రికల్, ప్లంబరింగ్ స్టేషనరీ, సిసి కెమెరా తదితర బిల్లులకు సంబంధించిన నిధులను ఆమోదించామన్నారు. ఆసుపత్రికి అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని అమృత స్కీం కింద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పేద ప్రజలు వైద్యం కోసం ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న వసతులను మరింత పటిష్టం చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**నంద్యాల, ఏప్రిల్ 14 :-**



భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు, దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉంటూ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ గా తాను ఎంపికైన తర్వాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసిందన్నారు. సదరు రాజ్యాంగంలో దేశ అభివృద్ధి, సంక్షేమానికి అణుగుణంగా ఎప్పటికపుడు సవరణలు చేసుకోవడం జరుగుతుందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, రచయితతో పాటు వారు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావని వారి మేధస్సుకు మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత భావితరాలు కూడా వారు అందించిన సంక్షేమ ఫలాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న అంటరానితం, కుల వివక్షతను చదువుతో అధిగమించారని, అందుకు విద్యార్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంత ప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలని... సరైన విద్య ఉంటే ఎంతటి అవరోధనైనా ఎదుర్కొని నిలబడి ఉన్నత స్థాయిలో నిలబడి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో పాటు మరికొంత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో వచ్చే ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను వసతి గృహాల్లోనే నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తదనుగుణంగా వారి ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఎకనమిక్స్ లాంటి కష్టమైన సబ్జెక్టులో పిహెచ్డి పొందిన మొట్టమొదట వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు.జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గృహంలో చేర్చడం జరిగిందని అందుకు వసతి గృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు కూడా కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సబ్జెక్ట్ పై పట్టు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఫోన్స్, టాబ్స్ మాయలో పడి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయాల్లో మహనీయులు వ్రాసిన పుస్తకాలను పఠనం చేయాలన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ముఖ్యంగా ఆత్మరక్షణ కొరకు కరాటే, స్విమ్మింగ్ తదితర ఆటల్లో కూడా రాణించాలన్నారు. ఎక్కువ శాతం గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ గారు ముఖ్యంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంశాలను తెలుపడం జరిగిందని ఆ పదాలను మన జీవితంలో అన్వయించుకోవాలన్నారు. జిల్లాలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయడానికి పట్టణంలో చాలా స్థలాలను పరిశీలించడం జరిగిందని చివరికి అందరీ సమ్మతితో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత సంఘాల నాయకులు బాలస్వామి, బాల నాయక్, జీవన్ రాజ్, డివిఎంసి/సఫాయి కర్మచారి చైర్మన్ చెన్నమ్మ సభ్యులు మహేశ్వరి, లక్ష్మి, శ్రీరాములు, దామోదర నాగశేషు, లక్ష్మన్న, జాషువ, దేవదానం, భూషణ్, బెనర్జీ, విద్యార్థిని పూజిత డా.బి.ఆర్.అంబేద్కర్ దేశ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు చింతామణి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ జమీవుల్లా, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు, కౌన్సిలర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





# రూ.6 లక్షలలోపే కొత్త కారు..

మీరు నూతన సంవత్సరంలో బడ్జెట్ ధరలో మంచి కారు కొనుగోలు చేయాలను భావిస్తున్నారా? అయితే, మీకో మంచి ఆఫర్ అందుబాటులో ఉంది. కేవలం రూ.6 లక్ష లోపే కొత్త కారు కొనుగోలు చేయచ్చు. కంపెనీ ఇయర్ ఎండ్ ఆఫర్ కింద రూ.65 వేల వరకు డిస్కౌంట్ అందిస్తోంది. మరెందుకు ఆలస్యం ఇప్పుడే బుక్ చేసుకోండి..

మరి కొన్ని రోజుల్లో 2024 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో కస్టమర్లను ఆకర్శించేందుకు కార్ల తయారీ కంపెనీలు ఇయర్ ఎండ్ ఆఫర్లు తీసుకొస్తున్నాయి. తమ వాహనాలపై భారీ తగ్గింపు ఇస్తూ స్టాక్‌ను ఖాళీ చేస్తున్నాయి. దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ సైతం కొన్ని మోడళ్లపై డిస్కౌంట్ ఆఫర్లు అందిస్తోంది. కంపెనీ తన హ్యాచ్‌బ్యాక్ మోడల్ ఇగ్నిస్‌పై భారీగా డిస్కౌంట్ ఇస్తోంది. కస్టమర్‌లు ఈ ఆఫర్‌ను ఎక్స్ఛేంజ్ బోనస్, క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ డిస్కౌంట్ రూపంలో పొందవచ్చు. నూతన ఏడాదికి బడ్జెట్ ధరలో కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఇది మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు.

మారుతీ ఇగ్నిస్ కారుపై రూ.65,000 వరకు తగ్గింపు లభిస్తోంది. అందులో రూ.40,000 వరకు క్యాష్ డిస్కౌంట్ ఉండగా.. రూ.15,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.10,000 వరకు కార్పొరేట్ బోనస్ లభిస్తుంది. ఈ ప్రయోజనాలు డిసెంబర్ 31, 2023 వరకు చెల్లుబాటులో ఉంటాయి. అయితే డీలర్‌షిప్ ప్రాంతం, కారు రంగు, వేరియంట్, స్టాక్ లభ్యత, ఇతర అంశాలను బట్టి ఆఫర్లు మారే అవకాశం ఉంటుంది. మీ సమీప అధీకృత మారుతి సుజుకీ డీలర్‌షిప్‌ను సంప్రదించి ఆఫర్ వివరాలు తెలుసుకోవడం మంచిది. ఇగ్నిస్ దాని ఇంజిన్ గరిష్ఠంగా 83 %శక్తినీ, 113 గరిష్ఠ టార్క్‌ను ఉత్పత్తి చేయగలదు. ఈ కారులో 5- స్పీడ్ మ్యాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉంది. ఇగ్నిస్ ప్రీమియం, అప్‌డేట్ చేసిన ఇంటీరియర్‌ను కలిగివుంది. ఈ కారులో ఐదుగురు సులభంగా కూర్చోవచ్చు. స్మార్ట్ ప్లే స్టూడియో ఫీచర్‌తో కూడిన 7-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. కాల్స్, మ్యూజిక్, నావిగేషన్ వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ కూడా కారులో ఉంది. ఈ కారులో కంపెనీ నెక్సా సేఫ్టీ షీల్డ్‌ను అందించింది. ఇగ్నిస్‌కు డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్‌బ్యాగ్‌లు, తో కూడిన , వెనుక డోర్ చైల్డ్ లాక్, వెనుక పార్కింగ్ కెమెరా, చైల్డ్ సీట్ లాక్ యాంకర్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి.

రూ.5.84 లక్షలే..

మారుతీ సుజుకీ తన నెక్సా ప్రీమియం డీలర్‌షిప్ ద్వారా ఇగ్నిస్‌ను విక్రయిస్తోంది. దీని ధర రూ. 5.84 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతోంది. ఆపైన రూ.65 వేల వరకు డిస్కౌంట్ పొందే అవకాశం ఉంది. ఈ కారు టాప్ మోడల్ రూ.8.16 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. భారతీయ మార్కెట్లో ఇది టాటా టియాగో, హ్యుందాయ్ ఐ10, టాటా పంచ్‌లకు పోటీగా ఉందని చెప్పవచ్చు.

# రైల్వే నుంచి రూ.1374 కోట్ల ఆర్డర్..




రైల్వే శాఖ నుంచి రూ.1,374 కోట్ల భారీ ఆర్డర్ అందుకున్న క్రమంలో ఓ ఇంజినీరంగ్ కంపెనీ స్టాక్ దూసుకెళ్తోంది. గురువారం ట్రేడింగ్‌లో 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇవాళ సైతం జోష్‌లో కొనసాగుతోంది. గత 2 ఏళ్ల కాలంలో చూస్తే ఏకంగా 511 శాతం లాభాలు అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి. ఇంజినీరింగ్ సెక్టార్‌కు చెందిన మల్టీ బ్యాగర్ స్టాక్ టెక్సా మాకో రైల్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ అదరగొడుతోంది. ఈ కంపెనీ డిసెంబర్ 20న రైల్వే శాఖ నుంచి రూ. 1,347 కోట్లు భారీ ఆర్డర్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఆ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గురువారం ట్రేడింగ్‌లో 5 శాతానికిపైగా పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇవాళ శుక్రవారం డిసెంబర్ 22 రోజు ట్రేడింగ్ లోనూ మంచి జోష్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం రూ. 172.85 వద్ద కొనసాగుతోంది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తున్న ఈ స్టాక్ గురించి తెలుసుకుందాం. 2023, డిసెంబర్ 20 నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ ప్రకారం.. రైల్వే బోర్డు 3400 %దీూశచీూ% వ్యాగన్‌ల తయారీ సరఫరా కోసం కంపెనీకి ఆర్డర్ ఇచ్చింది. వీటిలో 1133 వ్యాగన్‌లలో మొదటి విడత 2024, డిసెంబర్ 31 నాటికి అందించాలి. రెండో విడతలో 2025, జూన్ 30 నాటికి 1133 వ్యాగన్‌లు అందించాలి. 2025, డిసెంబర్ 31 నాటికి 3వ విడత 1134 వ్యాగన్‌లు అందించాలి. . ఈ ఆర్డర్ విలువ సుమారు రూ. 1374.41 కోట్లు అని కంపెనీ తెలిపింది. 2023 సెప్టెంబర్ తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 70 శాతం వృద్ధి చెంది రూ. 20 కోట్లుగా నమోదు చేసింది.

కంపెనీ ఆదాయం 64 శాతం పెరిగి రూ. 805 కోట్లకు పెరిగింది. 2023 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 70 శాతం వృద్ధి చెంది రూ. 20 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఏకీకృత మొత్తం ఆదాయం 64 శాతం పెరిగి రూ. 805 కోట్లకు పెరిగింది. సెగ్మెంట్ నుంచి దాని స్థూల ఆదాయం 3 రెట్లు పెరిగి రూ. 616 కోట్లకు చేరుకుంది. ఇది క్రితం సంవత్సరం రూ. 192 కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 188.95 గా ఉంది. 52 వారాల కనిష్ట ధర రూ. 40.49 గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,574.25 కోట్లుగా ఉంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు చూసుకంటే ఈ కంపెనీ షేర్లు 196 శాతం లాభపడ్డాయి. గత ఒక సంవత్సరంలో 209 శాతం పెరిగాయి. గత రెండు సంవత్సరాలలో 511 శాతం లాభపడ్డాయి. గత మూడు సంవత్సరాలలో 550 శాతం పెరిగింది. రెండేళ్ల క్రితం ఇందులో రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.6 లక్షల పైన ఉంటుంది. అదే మూడేళ్ల క్రితం కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు రూ.6.50 లక్షల పైన విలువ ఉంటుంది.

# తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర..

క్రిస్మస్ వేళ కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ప్రకటించాయి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ. తగ్గించిన కొత్త రేట్లు డిసెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపాయి. క్రిస్మస్ వేడుకలకు ప్రజలు సిద్ధమవుతున్న క్రమంలో కేంద్ర సర్కార్ శుభవార్త చెప్పింది. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. నూతన సంవత్సరం, క్రిస్మస్ వేడుకల సందర్భంగా నాలుగు మెట్రో నగరాల్లో19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు శుక్రవారం ప్రకటించా యి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై నగరాల్లో ఒక్కో సిలిండర్ పై రూ.39.50 తగ్గిస్తున్నట్లు వెల్లడించాయి. తగ్గించిన కొత్త రేట్లు ఈ రోజు అంటే 2023, డిసెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపాయి. ధరలు తగ్గిన తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 1757.50కి దిగివచ్చింది. అయితే, 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ ధరలు తగ్గించినప్పటికీ డొమెస్టిక్ (గృహ వినియోగ సిలిండర్) ఎల్‌పీజీ సిలిండర్ ధరలను మాత్రం మార్చలేదు ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు. ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్ ధరలు స్థిరంగానే కొనసాగుతు న్నాయి. సాధారణంగా కమర్షియల్, డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలకు సంబంధించి ప్రతి నెల మొదటి రోజున సమీక్షిస్తాయి చమురు సంస్థలు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా ధరలను మారుస్తుంటాయి.

# అర్జెంట్‌గా మనీ కావాలా?

మీకు అత్యవసరంగా డబ్బులు అవసరమయ్యాయా? క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా? అయినే నో టెన్షన్. మీరు మీ ఎల్ఐసీ పాలసీపై చాలా తక్కువ వడ్డీకే రుణం తీసుకోవచ్చు. మరి దీని అర్హతలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అనే వివరాలు తెలుసుకుందాం. అనుకోని సంఘటన జరిగినట్లు అత్యవసరంగా పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. అప్పుడు ఏం చేయాలో తోచదు. బ్యాంకులో రుణం తీసుకోవడం అంటే కాస్త సమయం తీసుకుంటుంది. వడ్డీ రేట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి. క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్న వారికి బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు ఇష్టపడవు. అలాంటి వారి కోసం ఓ మంచి అవకాశం ఉంది. చాలా తక్కువ వడ్డీకే, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నా లోన్ పొందే సులభమైన మార్గం. అదే ఎల్ఐసీ పాలసీ పై లోన్ తీసుకోవడం. మీ వద్ద ఎల్ఐసీ పాలసీ ఉంటే చాలా వేగంగా తక్కువ వడ్డీకే లోన్ పొందే అవకాశం ఉంది. ఆ వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. భారతీయ జీవిత బీమా సంస్థలో పాలసీ కలిగిన వారు ఈజీగా లోన్ తీసుకొచ్చు. పాలసీ స్వాధీన విలువలో 90 శాతం వరకు రుణంగా ఇస్తుంది ఎల్ఐసీ. అయితే, ఎల్ఐసీ ఎండోమెంట్ పాలసీదారులకు మాత్రమే ఈ లోన్ పొందే అర్హత ఉంటుంది. ఆరు నెలలకోసారి వడ్డీ చెల్లిస్తూ పాలసీ గడువు ముగిసే వరకు అసలు చెల్లించకుండా లోన్ కొనసాగించే వెసులుబాటు ఉంది. మెచ్యూరిటీ తర్వాత వచ్చే మొత్తం నుంచి ఎల్ఐసీ లోన్ మొత్తాన్ని మినహాయించుకుంటుంది. లేదా పాలసీదారుడు మరణిస్తే పరిహారం నుంచి ఆ మేరకు తగ్గించుకుంటుంది. ఒక వేళ వడ్డీ కూడా చెల్లించకుంటే, పాలసీని ముందే టెర్మినేట్ చేసే హక్కు ఎల్ఐసీకి ఉంటుందని గుర్తుంచుకోవాలి.




అర్హతలు ఇవే.. ఎల్ఐసీ నుంచి లోన్ తీసుకోవాలంటే పాలసీ తీసుకుని కనీసం 3 సంవత్సరాలు నిండి ఉండాలి. మీ ఇన్సూరెన్స్ పాలసీకి సరెండర్ వ్యాల్యూ ఉండాలి. పాలసీ బాండ్?ను ఎల్ఐసీకి ఇవ్వాలి. ఇంకా అర్హత ఉంటే అదే పాలసీపై రెండో రుణం కూడా తీసుకునేందుకు వీలుంది. ఎల్ఐసీ కాకుండా ఇతర ఆర్థిక సంస్థల నుంచి సైతం మీ పాలసీపై లోన్ తీసుకోవచ్చు. కాకపోతే ఎల్ఐసీ సరెండర్ విలువపై 90 శాతం వరకు లోన్ ఇస్తే ఇతర సంస్థలు ఇంత కంటే తక్కువ మొత్తం ఇస్తాయి.ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎల్ఐసీ వెబ్సైట్లో ఆన్లైన్ సర్వీసెస్ సెక్షన్‌లో ఆన్లైన్ లోన్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత రిక్వెస్ట్ ఫర్ ద లోన్ ఆప్షన్ కనిపిస్తుంది. కొత్తగా రుణం తీసుకోవాలనుకునే వారి కోసం మరో ఆప్షన్ కూడా ఉంటుంది. పాలసీదారుడి బ్యాంకు ఖాతాలో లోన్ మొత్తం జమ అవుతుంది. అందుకే దీనికంటే ముందు ఎల్ఐసీకి ఇచ్చిన బ్యాంకు అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. మీ ఏజెంటు ద్వారా కూడా ఎల్ఐసీ పాలసీపై లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. లేదంటే నేరుగా ఎల్ఐసీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. ఏ విధానంలో దరఖాస్తు చేసినా, రుణం మాత్రం మీ బ్యాంకు అకౌంట్?లోనే జమ చేస్తారు. మీరు లోన్ను బ్యాంకు ద్వారా చెల్లించవచ్చు. లేదా ఎల్ఐసీ కార్యాలయానికి నేరుగా వెళ్లి అయినా చెల్లించవచ్చు. అత్యవసర సమయాల్లో వేగంగా రుణం పొందొచ్చు. పర్సనల్ లోన్ కంటే వడ్డీ రేటు చాలా తక్కువ. క్రెడిట్ స్కోర్‌తో అవసరం లేదు. ఏ ఇతర అర్హత పత్రాలను ఇవ్వాల్సిన పనిలేదు. అలాగే పాలసీదారుడు అకాల మరణం చెందితే, పాలసీ బెనిఫిట్స్ను కుటుంబానికి అందజేస్తారు.

# యూనివర్సిటీలో కాల్పులకు తెగబడిన విద్యార్థి..



తండ్రితో గొడవపడి.. అతడ్ని కాల్చి చంపిన ఓ విద్యార్థి.. అటు నుంచి నేరుగా తాను చదువుకుంటోన్న యూనివర్సిటీకి వచ్చాడు. అతడు తొలుత ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతోనే అక్కడకు చేరుకుని.. చివరకు మరో దారుణానికి ఒడిగట్టాడు. తోటి విద్యార్థులపై విచక్షణారహి తంగా కాల్పులు జరిపాడు. అత్యంత ఘోరమైన ఈ ఘటన ఐరోపా దేశం చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్ నగరంలో చోటుచేసుకుంది. ఆ దేశ చరిత్రలోనే తొలిసారి ఇంతటి దారుణం జరగడం గమనార్హం. మధ్య ఐరోపా దేశం చెక్ రిపబ్లిక్‌లో గురువారం దారుణమైన ఘటన చోటుచేసుకుంది. రాజధాని ప్రేగ్ నగరంలోని చార్లెస్ యూనివర్సిటీలో ఓ విద్యార్థి కాల్పులకు తెగ బడ్డాడు. ఈ ఘటనలో కనీసం 15 మంది మృతి చెందగా... మరో 30 మంది వరకూ గాయప డ్డారు. కాల్పుల సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడ్ని హతమార్చారు. యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీలోని ఫిలాసఫీ డిపార్ట్‌మెంట్ వద్ద ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందిత విద్యార్థి తొలుత తన తండ్రిని చంపి ఆపై యూనివర్సిటీకి వచ్చి కాల్పులకు తెగబడ్డట్టు సమాచారం.

తండ్రి హత్యలో నిందితుడి కోసం పోలీసుల గాలింపు చేపట్టిన తరుణంలోనే ప్రేగ్ నగరానికి చేరుకుని ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీస్ చీఫ్ మార్టిన్ వాంద్రసెక్ తెలిపారు. ఆత్మహత్య చేసుకోడానికి నిందితుడు ప్రేగ్‌కు వస్తున్నట్టు తెలుసుకుని.. అతడి కోసం ఛార్లెస్ యూనివర్సిటీ ఫిలాసఫీ విభాగం భవంతిలో పోలీసులు గాలిస్తుండగా మరో భవనంలోకి వెళ్లాడు. కాగా, గతంలో రష్యాలో జరిగిన ఇటువంటి ఘటనను స్ఫూర్తిగా తీసుకుని నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై చెక్ రిపబ్లిక్ అధ్యక్షుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబాలకు తన సంతాపం తెలియజేశారు. ఈ ఘటనపై ఇతర ఐరోపా దేశాధినేతలు విచారం వ్యక్తం చేశారు. 1993లో స్వతంత్ర దేశంగా చెక్ అవతరించిన తరువాత మొదటిసారి జరిగిన అత్యంత దారుణమైన కాల్పుల ఘటన ఇదే. దీంతో యావత్ దేశం షాక్‌లో కూరుకుపోయింది. చెక్ హోమ్ మంత్రి విట్ రకున్ మాట్లాడుతూ... ఘటనలో వేర్పాటువాద లేదా తీవ్రవాద కోణం లేదన్నారు. నిందితుడు తన స్వస్థలం హోస్టన్‌లో గురువారం ఉదయం తండ్రి చంపి.. రాజధానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వచ్చాడని అన్నారు. తరువాత అతడి ఇంటిలో చేసిన తనిఖీల్లో ప్రేగ్‌లో డిసెంబరు 15న మరొక వ్యక్తి, అతడి 2 నెలల కుమార్తెను హత్య చేసినట్టు ఆధారాలు బయటపడ్డాయి. అయితే, విద్యార్థికి గతంలో ఎటువంటి క్రిమినల్ రికార్డు లేదని అధికారులు చెప్పారు. ముష్కరుడి ఒంటిపై తీవ్ర గాయాలున్నాయని, అయితే అతడు తనను తాను చంపుకున్నాడా లేదా పోలీసులు జరిపిన కాల్పుల్లో కాల్చి చంపబడ్డాడా అనేది స్పష్టంగా తెలియరా లేదని పేర్కొన్నారు. దుండుగుడి కాల్పుల నుంచి తప్పించుకోడానికి పలువురు విద్యార్థులు భవంతిపై నుంచి దూకి ప్రాణాలు కాపాడుకు న్నారు. ఈ క్రమంలో వారికి గాయాలైనట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



# పూంఛ్ దాడికి ముందు ఉగ్రవాదుల రెక్కీ..


జమ్మూ కాశ్మీర్‌లో సైన్యంపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు అధికారులు చెబుతు న్నారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్న అధికారులకు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సైనికుల వాహనాలు వెళ్తాయని తెలిసి.. ఆ ప్రాంతంలో ముందు గానే ఉగ్రవాదులు రెక్కీ నిర్వహిం చినట్లు సైనిక ఉన్నతాధికారులు గుర్తించారు. నెల రోజుల వ్యవధిలోనే ముష్కరులు రెండుసార్లు దాడులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. జమ్మూ కాశ్మీర్‌లో సైనికులు వెళ్తున్న వాహనాలపై గురువారం ఉగ్రవాదులు కాల్పు లకు తెగబడిన ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు అమరులు అయ్యారు. గత నెల రోజుల వ్యవధిలోనే రెండోసారి ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం తీవ్ర సంచలనంగా మారింది. అయితే ఈ దాడికి పాల్పడేందుకు ముష్కరులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్న ట్లు తెలుస్తోంది. ముందుగా ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి.. ఆ తర్వాత మూల మలుపు వద్ద కొండల్లో దాక్కొని దాడులు చేసినట్లు భద్రతా అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై ఇప్పటికే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై ఉగ్రవాదులు భీకర కాల్పులకు తెగబడ్డారు. అయితే అక్కడే కొండపై నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు అధికారులు వెల్లడించారు. అయితే దాడికి ముందు ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి నట్లు తెలుస్తోంది. పూంఛ్ జిల్లాలోని ధేరా కి గాలి, బుఫ్లియాజ్ మధ్య గల ధత్యార్ మోర్ వద్ద గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు సైనికులపై ఉగ్రవాదులు దాడి చేశారు. సైనిక వాహనాలపై బుల్లెట్ల వర్షం కురిపించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపగా.. అప్పటికే వారు అక్కడి నుంచి పారిపోయినట్లు సైనిక ఉన్నతాధికారులు గుర్తించారు. అయితే ఉగ్రవాదులు చేసిన దాడిలో ఐదుగురు సైనికులు అమరులయ్యారు. అయితే ధేరా కి గాలి, బుఫ్లియాజ్ మార్గంలో ప్రమాదకరమైన మూలమలుపు ఒకటి ఉంది. దీంతో అక్కడే సైనిక వాహనాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు నిర్ణయించుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉన్న కొండల్లో ముందుగానే నక్కి ఉన్న ముష్కరులు.. ఆ ప్రమాదకరమైన మూల మలుపు వద్ద సైనిక వాహనాలు నెమ్మదిగా ప్రయాణించగానే కాల్పులకు దిగారు. వాహనాలు స్లోగా వెళ్తున్నప్పుడు సులువుగా దాడి చేయవచ్చని.. ముష్కరులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడి కోసం ఉగ్రవాదులు ముందుగానే రెక్కీ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ధేరా కి గాలి ప్రాంతంలో ఓ ఆపరేషన్ కోసం సైనికులను తరలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవా దులు కొండల్లో నక్కి ఉండి కాల్పులకు పాల్పడినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాడి జరిగిన ప్రాంతంలో భద్రతా సిబ్బంది కార్డన్ సెర్చ్ చేపట్టి అనువణువూ గాలిస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌లతో పాటు డ్రోన్లను ఉపయోగించి గాలింపు ఆపరేషన్ చేపట్టారు. అవసరమైతే అదనపు భద్రతా సిబ్బందిని మోహరించి ముష్కరులను పట్టుకుంటామని ఆర్మీ అధికారులు ప్రకటించారు.ఈ దాడికి బాధ్యత తమదే అని పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ ఇప్పటికే ప్రకటించుకుంది. మరోవైపు.. సైనికులపై ఉగ్రవాదులు కాల్పులు చేయడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం పెను సంచలనంగా మారింది. గత నెల రాజౌరీ జిల్లాలో ఉగ్రవాదులు ఇలాగే గుహల్లో నక్కి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఆ ఘటనలో ఇద్దరు యువ కెప్టెన్లు, ముగ్గురు జవాన్లు అమరులయ్యారు.

# లారీ డ్రైవర్లకు ఉచితంగా టీ

శివరామచారి రాత్రి పూట హైవేలపై లారీలు వెళ్తూ ఉంటాయి. లారీ డ్రైవర్లు నిద్ర లేకుండా వందల కిలోమీటర్లు డ్రైవింగ్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. దీంతో రాత్రి పూట రోడ్ యాక్సిడెంట్‌లను నివారించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లారీ డ్రైవర్లకు ఉచితంగా టీలు సరఫరా చేయాలని నిర్ణయించింది. వేడి వేడి టీ తాగడం వల్ల నిద్ర మత్తు వదిలి ప్రమాదాలు జరగ కుండా ఉంటాయని భావిస్తోంది. అతి వేగం, నిద్రమత్తు కారణంగానే రాత్రి పూట చాలా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. నిరంత రాయంగా లారీ డ్రైవర్లు వందల కిలోమీటర్లు ప్రయాణించడం వల్ల అలసటతో నిద్రమత్తు వచ్చి ప్రమాదాలకు కారణం అవుతూ ఉంటాయి. అయితే ఇలాంటి ప్రమాదాలు అర్ధరాత్రులు చోటు చేసుకోకుండా ఒడిశా ప్రభుత్వం కొత్త ప్రయత్నానికి తెర తీసింది.



రాత్రి పూట హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లకు నిద్రమత్తు వదిలేలా వేడి వేడి టీని ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే హైవేలపై ఉన్న దాబాల్లో లారీ డ్రైవర్లకు ఉచితంగా ఛాయ్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. హైవేల పక్కన ఉన్న దాబాలు, హోటళ్లలో లారీ డ్రైవర్లకు ఉచితంగా టీ అందించాలని ఒడిశా ప్రభుత్వం సూచించింది. ఈ కార్యక్రమం అమలులో భాగంగా ముందుగా రోజూ రాత్రి 3 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు ఫ్రీ ఛాయ్ ఇవ్వనున్నట్లు చెప్పింది. అయితే ఈ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఒడిశా రవాణా శాఖ మంత్రి టుకుని సాహు గురువారం వెల్లడించారు. రహదారులపై తరచూ జరుగుతున్న ప్రమాదాల్లో ఎంతోమంది చనిపోతున్నారని.. ఈ పరిస్థితిని నియంత్రించాలని సీఎం నవీన్ పట్నాయక్ ఆదేశాలు జారీ చేశారని మంత్రి టుకుని సాహు చెప్పారు. హెల్మెట్‌లు లేకుండా బైక్‌లు నడపకూడదని ఇప్పటికే ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు వివరించారు.




మరోవైపు.. సరకు రవాణా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు రాత్రిళ్లు నిద్రలేమితో ఉంటారని.. అలాంటి వారికి హైవేలపై ఉండే దాబాలు, హోటళ్లలో ఫ్రీ టీ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

టీ తాగిన తర్వాత లారీ డ్రైవర్లు కొద్దిసేపు రెస్ట్ తీసుకునేలా హైవేల పక్కన కొన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఒడిశా ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతోపాటు ఒడిశాలోని 30 జిల్లాల్లో లారీ టెర్మినల్స్ నిర్మిస్తున్నామని.. అందులో లారీ డ్రైవర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. డ్రైవర్లు నిద్రపోవడానికి, స్నానాలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణం కోసం మంత్రి రామానాయుడు శ్రమదానం

**అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ దశల వారీగా నిర్మాణాలు**

**అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా**

**చింతపర్రు అరుంధతి పేటలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో-మంత్రి రామానాయుడు**



**విజయవాడ :ఉదయం న్యూస్:):**

-అంబేద్కర్ స్ఫూర్తితో చింతపర్రు అరుంధతి పేటలో అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్లాబ్ నిర్మాణ పనులను

ఆ ప్రాంత ఎస్సీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్లాబ్ సెంట్రింగ్ పనుల్లో మంత్రి రామానాయుడు స్వయంగా పైకి ఎక్కి, చెక్కలు అమర్చి, మేకులు కొట్టే పని చేశారు.ఐరన్ కటింగ్ చేసి భుజంపై ఎత్తుకొని పనుల వద్దకు చేర్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సెంట్రింగ్ కార్మికులతో పనిలో మమేకమయ్యారు . మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళల్లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహల స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆ రోజే ఆయన నియోజకవర్గంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలన్నింటికీ స్లాబులు వేసి నీడ కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే అంబేద్కర్ జయంతి రోజున విగ్రహ స్లాబ్ పనుల్లో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని చెప్పారు. మహనీయుల విగ్రహాల స్థాపన, వాటి పరిరక్షణ పనుల్లో స్వయంగా పాల్గొంటే ఎంతో ఆనందం , సంతృప్తిని ఇస్తుందన్నారు.ఏ పని నైనా ఆదేశాలు ఇచ్చి చేయించడం కంటే ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో అంబేద్కర్ జయంతి వేడుకలను సంవత్సరం పొడవునా ఘనంగా నిర్వహించానన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందరమనంగా నిర్మిస్తే గత వైసిపి ఐదేళ్లలో కనీసం రంగులు కూడా వేయకుండా విధ్వంసానికి గురిచేసిందన్నారు. మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నానన్నారు. తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు ఎస్సీ వర్గాలు అండగా నిలిచారని వీరి రుణం తీర్చుకునేలా పనిచేస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల ద్వారా నియోజకవర్గ మొత్తం మీద రూ 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా గత వైసిపి ప్రభుత్వం లో ఐదు రూపాయలు కూడా ఖర్చు చేయలేదన్నారు. అంబేద్కర్ భావజాలానికి పీ 4 విధానానికి అవినాభావ సంబంధం ఉందన్నారు.డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ వాదిగా ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సవరపు వెంకటేశ్వర్లు, మెరుపే కిషోర్, కొండేటి బుద్ధుడు, లక్కవరపు పెద్ద శీను, కొండేటి మురళి, భరతల బాలయ్య, ఉప్పు శ్రీను, తానేటి నాగరాజు, సబ్బితి శ్రీకాంత్, వాసా మల్లికార్జున రావు, వీరమల్లు శ్రీనివాస్, తాళం అన్నపూర్ణ, కోడి విజయ భాస్కర్, కొండేటి నరేష్, గుమ్మాపు పెద్దిరాజు, చిర్రా రఘుబాబు, పెచ్చెట్టి బాబు, జీవి తదితర పాల్గొన్నారు.

వాడవాడలా జయంతి వేడుకలు

పాలకొల్లు నియోజకవర్గం లో వాడ వాడలా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ గాంధీ బొమ్మల సెంటర్, పూలపల్లి అంబేద్కర్ భవనం, పూలపల్లి సెంటర్, 10, 16 వార్డుల్లో, ఆగరు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి రామానాయుడు పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటమ నాయకులు, ఆయా ప్రాంతాల ఎస్సీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు రాష్ట్రపతి ముర్ము.. ప్రధాని మోదీ.. తెలుగు రాష్ట్రాల సీఎంల నివాళి

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా దేశ ప్రజలు ఆయనకు నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వీరితో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

## అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలి:



**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

వేములవాడలో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ విగ్రహ ఆవిష్కరణబాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో రూ. 30 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ భాగంగా నూతన అంబేద్కర్ చౌరస్తా,కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం విప్ మాట్లాడుతూ.అంబేద్కర్ జయంతి సందర్భంగా వేములవాడ లోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోకాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని వివరించారు.మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకొనేలా రూ .30 లక్షల తో కూడలి అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకుని కూడలిని అభివృద్ధి చేయించారని తెలిపారు. ఒక బిసి బిడ్డగా ఎవరూ అడగకున్న తాను అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించానని వివరించారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు.కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ బాష భౌతికకాయానికి దద్దాల నివాళి

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



కనిగిరి మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన వైసీపీ మైనారిటీ నాయకుడు షేక్ ఖాదర్ భాష అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ఖాదర్ భాష భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,వైస్ చైర్మన్ పార్టీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు పులి శాంతి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కౌన్సిల్లర్లు దేవకీ రాజీవ్, షేక్ షఫీ,కో-ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను,మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని,మున్సిపాలిటీ విభాగం అధ్యక్షులు సిరుప గో వర్ధన్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి,షేక్ నాగూర్ వలి,రహిమ, ఖాసీం, షరీఫ్,ఈర్ల శ్రీను,కంటూ కేశవ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఉత్తమ జర్నలిస్ట్ కి పురస్కారం....

**ప్రకాశం :- ఉదయం,**



కురిచేడులో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం 2024-25 వ సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కార వేడుకలు శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించగా కురిచేడు మండల సాక్షి దినపత్రిక రిపోర్టర్ గా పనిచేస్తున్న పెనుగొండ వెంకట సుబ్బారెడ్డికి బాలకార్మిక నిర్మూలన విభాగంలో ఉత్తమ జర్నలిస్టుగా రిటైర్డ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (యన్.వి రమణ)చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రం, ఐదువేల నగదు ప్రోత్సాహం అందుకున్నారు. ఈసందర్భంగా ఆదివారం కురిచేడులో ఆంధ్రప్రభ బి.ఎం షేక్ చిన్నకరిముల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అవార్డు గ్రహీత పెనుగొండ సుబ్బారెడ్డిని శాలువాతో సత్కరించి శాంతికి మారుపేరైన బుద్ధుని చిత్రపటంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ దినపత్రిక ఉదయం స్టేట్ బ్యూరో జూపూడి గురుకాంతాచారి,ఈనాడు ఈశ్వర్ రెడ్డి, వార్త రత్నాచారి, ఆంధ్రప్రభ శ్రీనివాస రావు, సూర్య వెంకట రెడ్డి, ఏపి న్యూస్ 90 సంతోష్ పాల్గొన్నారు.

## స్వేచ్ఛ,సమానత్వం, సోదరభావమే అంబేద్కర్ జీవిత సూత్రాలు.......

**కురిచేడు :-ఉదయం,**



దేశంలో వున్న సామాజిక అసమానతల నిర్మూలన కోసం, అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయంగా నిలుస్తుందని, కురిచేడు మండల జడ్పీటీసి నుసుం వెంకటనాగిరెడ్డి తెలిపారు,

సోమవారం జడ్పీటీసి కార్యాలయం ఆవరణలో, అంబేద్కర్ 134 జయంతి వేడుకలు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,మరియు దళితనేత కోలా సంతోష్ కుమార్ ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు, ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘణ నివాళులర్పించారు,ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కులమత భేదాలనుతొలగించి, అందరికీ హక్కుల్ని కల్పించేందుకు, అంబేద్కర్ పోరాడిన తీరును గుర్తు చేస్తూ,ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు,వైసీపీ మండల కన్వీనర్ యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ,అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా అందించిన మార్గదర్శనం, నేటి సమాజానికి దీపస్తంభంలా నిలుస్తోందన్నారు, అనంతరం రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం పొందిన పెనుగొండ వెంకట సుబ్బారెడ్డి కి పౌర సన్మానం కార్యక్రమం ఘణంగా నిర్వహించారు పూలమాలలు దుశ్శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, నియోజకవర్గం బీసి సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజయ్య,సర్పంచ్ కృష్ణయ్య,యాజీ ఏయంసి వైస్ చైర్మన్ కండె గంగయ్య యాదవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి,ఊట్ల వెంకటేశ్వర్లు, నాయకులు గుంటక నాసర్ రెడ్డి,సారెడ్డి నాగిరెడ్డి,అంకె గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు,దాసరి రమేష్,జోషప్,నక్క బుజ్జి, చిన్న,నుసుం బుజ్జి, శ్రీను తదితరులు ఉన్నారు,

## ప్రజల గుండెల్లో నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ ఎమ్మెల్యే రేగం మత్యలింగం

**(అరకులోయ ఉదయం న్యూస్:):**



ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే వ్యక్తి శాస్త్రవేత్తగా రాజకీయవేత్తగా న్యాయవాదిగా సంఘసంస్కర్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్యలింగం కొనియాడారు. అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అరకులోయలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూన్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగాఅంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేం దుకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటోంది.ఈ కార్యక్రమం అంబేత్కర్ యువజన సంఘం నాయకులు దూరియ.గోవర్ధన్ జనసేన నియోజక ఇన్చార్జి చెట్టి చిరంజీవి సమర్ధి రఘునాథ్ సుంకరి ఆనంద్ మధుసూదన్ వైసిపి మండల కార్యదర్శి హెచ్ బి రామునాయుడు మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామూర్తి పరశురామ్ కొర్ర గాసి అరకు జడ్పీటీసీ శెట్టి రోషిణి దుంబ్రిగూడ ఎంపీపీ ఈశ్వరి చిన్నారావు విజయ్ కుమార్ శెట్టి అప్పాలు కార్యకర్తలు ప్రజలు వ్యాపార వేత్తలు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం చేయటంలో దాతల సేవలు మరువలేనివి

**పెదకూరపాడు,ఏప్రిల్ 14**



నిరుపేదలకు అన్నదానం చేయడంలో దాతలు ముందుకు వచ్చి అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నార్తుల ఆకలి తీర్చే ప్రయత్నాన్ని ప్రతివారు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భోజన హోటల్ నిర్వాహకులు పొట్టి కన్న సహకారంతో వలస కూలీలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఏమారుమూల ప్రాంతమైన ఎటువంటి ఫంక్షన్లలో అయినా ఆహారం మిగిలితే ఈ ఫోన్ నెంబర్లకు 8886777767, 9848977677 తమకు సమాచారం ఇస్తే మా టీం ప్రతినిధులు మీవద్దకు వచ్చి ఆహారాన్ని సేకరించి లేని వారికి పెట్టి వారి ఆకలి తీరుస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ విందులు,వినోదాలు ఘనంగా జరుపుకునే ఫంక్షన్లలో వృధా అయ్యే ఆహారాన్ని సేకరించి పూటగడవని ఆకలితో అలమటించే నిరుపేదలకు ఆహారాన్ని అందించగలడం మహాభాగ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెర్రి పోతుల ఇమ్మానియేల్,దాసరి కారుణ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## బడుగులకు అడుగులు నేర్పిన మహనీయుడు అంబేద్కర్... ప్రధానోపాధ్యాయుడు సంజీవ్ రావు...

**దుంబ్రిగుడ ఏప్రిల్ 14(ఉదయం న్యూస్):**



బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి అడుగులు నేర్పాడని, కోట్లాదిమంది జీవితంలో వెలుగులు నింపారని ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అంబేద్కర్ చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు, ఆయా పార్టీ నాయకులు, అల్లూరి యువజన సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక వేత, న్యాయ కోవిదుడు, రాజనీతి జ్ఞానుడు, అంటరానితనం వివక్షాలపై అలుపెరగని పోరు చేసిన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎత్తిన ,సామాజిక సమరసతకు నేతృత్వం వహించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పారు. ఇటువంటి గొప్ప మహానుభావుడి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి, స్థానిక సర్పంచ్ వెంకట్రావు, ఎంపీటీసీ గీత, అప్పలరాజు, సింహాద్రి, ఆనంద్ రావు, జిసిసి మేనేజర్, అల్లూరి యువజన సేవా సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్, కార్యదర్శి నవ సూర్య, పాత్రికేయులు అర్జున్, ఉపాధ్యాయులు, శ్రీను, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి-డోన్ యూటీఎఫ్

**ఉదయం న్యూస్:-**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,నిమ్నజాతి ప్రజల అభ్యున్నతికి నిరంతరము కృషి చేసిన మహా నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శులు సుబ్బ రాయుడు,నరసింహారెడ్డి, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి పేర్కొన్నారు. అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డోన్ డివిజన్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని పోలీసు స్టేషన్ వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం,అస్పృశ్యత రాజ్యమేలుతున్న కాలంలో అంబేద్కర్ గారు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అంబేద్కర్ గారు సాధారణ సామాజిక మరియు ఆర్థిక వివక్షకు గురయ్యారని,పాఠశాలలో కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. బాబా సాహెబ్ గా ప్రసిద్ధి చెందిన అంబేద్కర్ గారు న్యాయ నిపుణుడు,రాజకీయ వేత్త,ఆర్థిక వేత్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డోన్ మండల అధ్యక్షుడు లక్ష్మీ నాయక్, ప్రధాన కార్యదర్శి గోపాల్, ప్యాపిలి అధ్యక్షుడు రమేష్ నాయుడు, రామమూర్తి, లక్ష్మయ్య, సంజీవరెడ్డి, మద్దిలేటి ,బాల రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్,కృష్ణా నాయక్,అబ్దుల్ లతీఫ్, సంజీవ రాయుడు,జగన్నాథ రెడ్డి, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు

ఎడిటర్ : సి. శేఖర్ యం

# 'కన్నప్ప'లో ప్రభాస్ లుక్..






మంచు విష్ణు హీరోగా ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న మూవీ 'కన్నప్ప'. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో మంచు విష్ణు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఎంతో మంది ప్రముఖ నటీనటులు అతిథి పాత్రలో కనిపించబోతున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్, అక్షయ్ కుమార్‌లు సినిమాలో గెస్ట్ రోల్స్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన పాత్రలను రివీల్ చేసి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రతి పాత్ర కన్నప్ప సినిమాపై అంచనాలు పెంచాయి అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అందరి దృష్టి కన్నప్పలో ప్రభాస్ లుక్‌పై ఉందనే విషయం తెల్సిందే.

ఆ మధ్య కన్నప్పలో ప్రభాస్ ఎలా కనిపించబోతున్నారనే లుక్ రివీల్ అయ్యింది. ఆ లీక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ కాకముందే చిత్ర యూనిట్ సభ్యులు వేగంగా స్పందించి డిలీట్ చేయించారు. ఆ ఫోటోలు చూసిన వారు సైతం కన్నప్ప నుంచి ప్రభాస్ లుక్ అధికారికంగా ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు కన్నప్ప టీం నుంచి ప్రభాస్ లుక్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా విడుదల వరకు ప్రభాస్ లుక్ కోసం వెయిట్ చేయాల్సి ఉంటుందని కొందరు భావించారు. కానీ అప్పటి వరకు వెయిట్ చేయించకుండానే సస్పెన్స్‌కి తెర దించుతూ ప్రభాస్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల చేయబోతున్నారు.

కన్నప్పలోని తన పాత్ర లుక్‌ను ఫిబ్రవరి 3న విడుదల చేయబోతున్నట్లు ఉన్న పోస్టర్‌ను ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. దాంతో ఒక్కసారిగా కన్నప్ప గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ప్రభాస్ కళ్ల వరకి చూపించి నుదుటిన విభూది పెట్టుకుని, త్రిశూలం పట్టుకుని ఉన్న పోస్టర్‌ను చూపించడం ద్వారా అంచనాలు మరింతగా పెంచారు. ప్రభాస్ ఈ సెమీ లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ కళ్లలో రౌద్రం చూస్తూ ఉంటే సినిమాలో ప్రభాస్ లుక్ మరో లెవల్‌లో ఉంటుందేమో అనిపిస్తుందని నెటిజన్స్, ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కన్నప్ప స్థాయిని పది రెట్లు పెంచే విధంగా ప్రభాస్ లుక్ ఉండటం ఖాయం అనిపిస్తుంది. 'కన్నప్ప' సినిమాని పనికట్టుకుని ట్రోల్ చేసే బ్యాచ్ నోళ్లు మూత పడేట్టుగానే ప్రభాస్ పోస్టర్ ఉంది.

ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యింది. ఫిబ్రవరి లేదా మార్చి నెలలోనే సినిమా మొదటి కాపీ సిద్ధం కానుందని తెలుస్తోంది. సినిమాను విభిన్నంగా ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో మంచు విష్ణు చాలా ముందు నుంచే ఇలా పోస్టర్స్‌ను ఒకొక్కటి చొప్పున విడుదల చేస్తూ వస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా జ్యోతిర్లింగాలను దర్శించుకోబోతున్నట్లు మంచు విష్ణు ప్రకటించారు. చాలా కాలంగా మంచు విష్ణు ఈ సినిమాపై వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా కథ రచనలో మంచు విష్ణు కీలకంగా ఉన్నారు. మంచు విష్ణు ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నారు. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

# మంచుకి చేదు అనుభవం..



మంచు లక్ష్మి ఇండిగో ఎయిర్ లైన్స్ మీద వరుసగా ట్వీట్లు వేస్తూనే ఉంది. ఇండిగో సిబ్బంది ప్రవర్తించే తీరు, అక్కడి విధానాల మీద మండి పడింది. ఇదేం పద్దతి? ఓ ఎయిర్ లైన్స్‌ను ఇలానే నడిపిస్తారా? కస్టమర్లతో ఇలానే ప్రవర్తిస్తారా? అంటూ ఫైర్ అయింది. ఇక ఇండిగో మీద ఇలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇదేమీ మొదటి సారి కాదు. ఇంతకు ముందు కూడా మంచు లక్ష్మి ఇలానే ఇండిగో తీరు మీద అసహనం వ్యక్తం చేసింది.మంచు లక్ష్మి ప్రస్తుతం సోషల్ మీడియాలో వరుసగా ట్వీట్ల మీద ట్వీట్లు వేస్తోంది. ఇండిగో ఎయిర్ లైన్స్ మీద మంచు లక్ష్మి అసహనం వ్యక్తం చేసింది. మంచు లక్ష్మికి ఇండిగో టీం నుంచి చేదు అనుభవం ఎదురైంది. లగేజ్ విషయంలో మరోసారి మంచు లక్ష్మికి ఇబ్బంది తలెత్తింది. గతంలోనూ మంచు లక్ష్మి ఇలా ఇండిగో మీద అగ్గి మీద గుగ్గిలం అయిన సంగతి తెలిసిందే. అసలు ఈ ఇండిగో సంస్థ ఈ మధ్య కాస్త నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది.

చాలా మంది సెలెబ్రిటీలు ఇండిగో మీద వరుసగా కంప్లైంట్స్ ఇస్తూనే ఉన్నారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సర్వీస్ గానీ, టీం బిహేవియర్ గానీ సరిగ్గా లేదని, దురుసుగా ప్రవర్తిస్తున్నారని, లగేజీ విషయంలోనూ బాధ్యతారాహిత్యంగా ఉంటున్నారని అంతా ఫిర్యాదులు చేస్తున్నారు.

తాజాగా మళ్లీ మంచు లక్ష్మి ఇండిగో వ్యవహార శైలి మీద విరుచుకుపడింది. ఇదేం పద్దతి, ఇదేం నిర్వహణ అంటూ తన అసహనాన్ని వ్యక్తం చేసింది.

నా బ్యాగుని నిర్దాక్షిణ్యంగా లాగి పక్కన పడేశారు.. కనీసం నా బ్యాగుని ఓపెన్ చేసుకుని చూసుకునే అవకాశం కూడా ఇవ్వడం లేదు.. నా బ్యాగులోని వస్తువులు పోతే..ఏమైనా అయితే మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారా? అంటూ మంచు లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసింది. మరి ఇంత వరకు మంచు లక్ష్మి ట్వీట్ల మీద ఇండిగో టీం స్పందించలేదు. ఇక మంచు లక్ష్మి ట్వీట్‌కు జనాలు స్పందిస్తూ.. మాక్కూడా ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయ్.. ఈ మధ్య ఇండిగో వరెస్ట్‌గా మారిందని అంటున్నారు. సర్వీస్ సరిగ్గా లేదని, స్టాఫ్ కూడా చాలా రూడ్‌గా ప్రవర్తిస్తున్నారని చెప్పుకొచ్చారు. మొత్తానికి మంచు లక్ష్మికి మాత్రం ఇలా ఇండిగో ఇంకెన్ని ఇబ్బందులు ఎదురవుతాయో చూడాలి. గతంలోనూ చాలా మంది హీరోయిన్లు కూడా ఈ ఇండిగో సర్వీస్‌ల మీద కంప్లైంట్స్ చేశారు. మంచు లక్ష్మి తాజాగా తన ఫ్రెండ్స్‌తో కలిసి సందడి చేసింది. ఈ క్రమంలో తాప్సీ, మంచు లక్ష్మి ఫోటోలు కూడా నెట్టింట్లో వైరల్ అయ్యాయి.

# మళ్లీ కంటిన్యూ అయితే...



తెలుగు రాష్ట్రాల్లో శ్రీరెడ్డి చాలా పాపులర్. ఆమె తెలుగు సినిమా ఇండస్ట్రీ వారి నుంచి మొదలుకుని రాజకీయాల్లో ఉన్న వారి వరకు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసి వివాదాస్పద బ్యూటీగా నిలిచింది. సినిమా ఇండస్ట్రీలోని కొందరిపై శ్రీరెడ్డి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్‌లో సభ్యత్వం కోసం ఆమె చేసిన పోరాటం అంతా ఇంతా కాదు. ఇండస్ట్రీలో ఆమెపై వచ్చిన వ్యతిరేకత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాంతో ఆమె తమిళనాడు షిఫ్ట్ అయింది. కొన్నాళ్లు యూట్యూబ్ ద్వారా కంటెంట్ ఇస్తూ వచ్చింది. జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో వైకాపా పార్టీకి వీర విధేయురాలిగా పనిచేశారు.

వైసీపీ పార్టీ గెలుపు కోసం చాలానే కష్టపడింది శ్రీరెడ్డి. జగన్‌ని కానీ.. వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని కానీ ఎవరైనా ఏమైనా అంటే ఎవరు స్పందించినా స్పందించకపోయినా శ్రీరెడ్డి వాయిస్ అయితే గట్టిగా వినిపించింది.

అయితే శ్రీరెడ్డి.. వైసీపీ పార్టీ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. ఆమె సేవల్ని వినియోగించుకోకుండా దూరం పెట్టింది. కాగా శ్రీరెడ్డి మాత్రం పార్టీపై విధేయత చూపిస్తూనే ఉన్నారు. ఇక ఎప్పుడైతే కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం అయ్యారో అప్పటి నుంచి శ్రీరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానేశారు.

ఈమధ్య కాలంలో రాజకీయాల గురించి, రాజకీయ నాయకుల గురించి పెద్దగా మాట్లాడుకుండా తనపని తాను చేసుకుంటున్న శ్రీరెడ్డి మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి తన పేరుతో కొంత మంది ఫేక్ అకౌంట్స్‌ను క్రియేట్ చేసి, తన కంటెంట్‌ను పోస్ట్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. తనకు ఉన్నది ఒకే ఒక్క అకౌంట్ అని, దాన్ని మాత్రమే ఫాలో కావాలని, ఇతర అకౌంట్స్‌లో వచ్చిన కంటెంట్ గురించి పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేసింది. అంతే కాకుండా తనపేరుతో అకౌంట్స్‌ను రన్ చేస్తున్న వారికి వార్నింగ్ ఇచ్చింది. మొదటి సారి కనుక స్వీట్‌గా చెబుతున్నాను అని, ఇదే కంటిన్యూ అయితే సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

కాగా శ్రీరెడ్డి పేరుతో సోషల్ మీడియాలో చాలా అకౌంట్‌లు దర్శనం ఇస్తున్నాయి. ఆమె ఫొటోలు వీడియోలు ఉపయోగించి కొన్ని అశ్లీల పోస్ట్‌లు దర్శనం ఇస్తున్నాయి. అంతేకుండా మరికొంతమంది కావాలనే ఆమెపై నెగిటివిటీని పెంచడానికి ఆమె ఫోటోను, పేరును వినియోగించి సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు షేర్ చేస్తూ ఫేక్ అకౌంట్స్‌ను జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయడానికి శ్రీరెడ్డి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మరి ఆ ఫేక్ అకౌంట్‌లను క్లోజ్ చేయకపోతే.. ఆమె గురించి తెలిసిందే కదా.. మామూలుగా ఉండదు మరి.



# షర్ట్ ఓపెన్ చేసిన భామలు

రకుల్ ప్రీత్ తాజాగా వదిలిన ఫోటోలు, నభా నటేష్ లో దుస్తుల్ని ప్రమోట్ చేస్తూ పెట్టిన పోజులు సోషల్ మీడియాని తగలబెట్టేసేలా ఉన్నాయి. ఈ భామల ఫోటోలు నెట్టింట్లో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మామూలుగానే అందాల ప్రదర్శనలో ఈ ఇద్దరు భామలు తమదైన ముద్రను వేస్తుంటారు. ఇద్దరూ వర్కౌట్లతో జిమ్‌లో పెట్టే పోజులు, వదిలే వీడి యోలు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చేలానే ఉంటాయి. సోషల్ మీడియాలో సెలెబ్రిటీలు అందులో మరీ ముఖ్యంగా హీరోయిన్లు తమ క్రేజ్‌ను, ఫాలోయింగ్‌ను కాపాడుకునేందుకు రకరకాల దారుల్ని వెతుక్కుంటున్నారు. అందాల ప్రదర్శనతో హీరోయిన్లు చేస్తున్న ఫోటో షూట్లు, వదలుతున్న ఫోటోలు, పెడుతున్న పోజులు ఎలా ఉంటున్నాయో అందరికీ తెలిసిందే. తెరపై కంటే ఇలా సోషల్ మీడియాలోనే ఎక్కువగా అందాలను ప్రదర్శిస్తున్నారు. ఈ అందాల ప్రదర్శనతో అయినా ఆఫర్లు వస్తాయని కొందరు ఆశపడుతుంటారు. ఇక తాజాగా నభా నటేష్, రకుల్ ప్రీత్‌లు వదిలిన ఫోటోలు మంటలు పెడుతున్నాయి.

రకుల్ ప్రీత్ ప్రస్తుతం సౌత్‌ను దాదాపుగా వాష్ అవుట్ అయినట్టే. రకుల్ ప్రీత్‌కు తెలుగులో హిట్టు వచ్చి, పెద్ద సినిమాలో కనిపించి చాలా కాలమే అవుతోంది. ఆమె ఫోకస్ అంతా కూడా బాలీవుడ్ సినిమాల మీదే ఉంటోంది. ఇక్కడ మాత్రం అప్పుడప్పుడు వివాదాలతో వార్తల్లో నిలుస్తుంటుంది. ఆమె పేరుని రాజకీయంగా ముడిపెట్టి వచ్చే రూమర్లు, చేసే ట్రోలింగ్ అందరికీ తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో ఈ భామ అప్పుడప్పుడు తన ఫాలోవర్ల మైండ్ బ్లాక్ చేసేలా ఫోటోలను వదులుతుంటుంది. తాజాగా రకుల్ ప్రీత్ వదిలిన ఫోటోలు, అందులో షర్ట్ లేకుండా, అందాలను ప్రదర్శించిన తీరుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇక నభా నటేష్ అయితే బాలీవుడ్ భామ దిశా పటానీ బాటలో నడుస్తోన్నట్టు గా ఉంది. ఇంత వరకు కెల్విన్ క్లైన్ అనే లోదుస్తులకు దిశా పటానీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేది. తాజాగా నభా నటేష్, రకుల్ ప్రీత్ ఒకే టైపులో ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం వీరిద్దరి ఫోటోలు నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతున్నాయి. నభా నటేష్ మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నిస్తోంది. కానీ ఆమెకు లక్ కలిసి రావడం లేదు. ఇక ఆమె హోప్స్ అన్నీ కూడా నిఖిల్ స్వయంభు చిత్రపైనే ఉన్నాయనిపిస్తోంది.

# సినిమా అంటే కళ కాదు కామర్స్..



టాలీవుడ్, కోలీవుడ్‌లో ఎనో సూపర్ హిట్ సినిమాలను చేసిన హీరో సిద్దార్థ్ ఈమధ్య కాలంలో చేస్తున్న వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన రాజకీయాలను ఉద్దేశించి, సినిమా ఇండస్ట్రీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఆమధ్య వైరల్ అయ్యాయి. తాజాగా సినిమా ఇండస్ట్రీ గురించి, బడ్జెట్, వసూళ్ల గురించి సిద్దార్థ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి ఆయన్ను వార్తల్లో నిలిపాయి. ఇండైరెక్ట్‌గా పుష్పతో పాటు ఇతర సినిమా కలెక్షన్లకు సిద్దార్థ కౌంటర్ ఇచ్చారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆయనేమన్నారో చూద్దాం.

ఒకప్పుడు సినిమా హిట్ అంటే.. 100 రోజులు, 150 రోజులు, 200.. 300 అని లెక్కలుండేవి. కానీ ఈ మధ్యకాలంలో ఈ లెక్కలన్నింటినీ చెరిపేశాయి కలెక్షన్లు. ఏ సినిమాకి ఎక్కువ కలెక్షన్లు వస్తే అదే హిట్టూ.. సినిమాలో కంటెంట్ ఉన్న్ లేకపోయినా కలెక్షన్లు వచ్చాయంటే అది హిట్టకిందే లెక్క కడుతుండటంతో ఈ కలెక్షన్ కిటుకులపై కీలక వ్యాఖ్యలు చేశారు హీరో సిద్దార్థ్. సినిమాకు వసూళ్లు బాగా వచ్చినంత మాత్రాన అది మంచి సినిమా అవ్వదని, ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ కళకు బదులు కామర్స్ ప్రధానంగా మారిందని అన్నారాయన. సినిమా అనేది కేవలం కమర్షియల్ ఎలిమెంట్‌గా మారిందని హీరో సిద్దార్థ్ వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్‌లో జరిగిన సాహితీ ఉత్సవంలో సినిమా – సామాజిక మార్పు అంశంపై చర్చలో సినిమా ఇండస్ట్రీ నుంచి హీరో సిద్దార్థ్ పాల్గొన్నారు. ఆ సమయంలో సిద్దార్థ్ మాట్లాడుతూ సినిమా అనేది పూర్తి స్థాయి కమర్షియల్ ఎలిమెంట్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా బడ్జెట్, వసూళ్ల ప్రమాణంగానే ఇండస్ట్రీ నడుస్తుందని ఇండైరెక్ట్‌గా భారీ బడ్జెట్ సినిమాలపై అసహనం వ్యక్తం చేశారు.

సాహితీ ఉత్సవంలో సిద్దార్థ్ మాట్లాడుతూ.. 'శ్రీశ్రీ గారి రచనలు చదవడంతో పాటు వేటూరి, సిరివెన్నెల గారి వల్ల తెలుగు భాష నేర్చుకున్నాను. మణిరత్నం గారి వద్ద సహాయ దర్శకుడిగా చేస్తున్న సమయంలో వేటూరి గారు పరిచయం అయ్యారు. వేటూరి, సిరివెన్నెల గారిని తెలుగులో ఏ చిన్న విషయం అర్థం కాకున్నా మొహమాటం లేకుండా అడిగేవాడిని. అలా తెలుసుకోవడం వల్లే నాకు తెలుగు భాష వచ్చింది. 7 భాషల్లో సినిమాలు చేసే అవకాశం నాకు దక్కింది. ఇప్పుడు సినిమాల గురించి బడ్జెట్, వసూళ్ల గురించి ఎక్కువ మాట్లాడుతున్నారు. సినిమాను ఒక కామర్స్‌గా మార్చేశారు. బాధ్యతాయుతంగా సినిమాలు చేయడం లేదు.

# వెంకీమామ రికార్డ్



సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఇప్పటికీ దుమ్ములేపుతున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు వచ్చిన టాక్, కొల్లగొడుతున్న రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక సీనియర్ హీరోల్లో వెంకటేష్ ఇప్పుడు రికార్డుల్ని క్రియేట్ చేశాడు. ఇంత వరకు టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఎవ్వరూ కొట్టని రికార్డుల్ని వెంకీమామ నెలకొల్పాడు. 270 కోట్లకు పైగా గ్రాస్‌ను సాధించిన ఘనత కేవలం వెంకీమామకే దక్కింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా క్రియేట్ చేస్తున్న రికార్డులు చేసిన టాలీవుడ్, ట్రేడ్ సర్కిళ్లు షాక్ అవుతున్నాయి. సంక్రాంతి సీజన్ ముగిసినా కూడా ఇదేం వసూళ్లురా నాయనా అనుకునేలా వస్తున్నాయి. ఇంకా అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. షోలన్నీ నిండిపోతోన్నాయి. ఫ్యామిలీ ఆడియెన్స్ దెబ్బకు సినిమాకు కాసుల వర్షం కురుస్తోంది. సినిమా టాక్, కలెక్షన్లకు తగ్గట్టుగా టీం ఇంకా ప్రమోషన్స్‌ను చేస్తూనే ఉంది. రీసెంట్‌గా భీమవరంలో సక్సెస్ మీట్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే.

భీమవరం సక్సెస్ మీట్‌లో వెంకీ మామ ఎనర్జీ చూసి అంతా షాక్ అవుతున్నారు. ఈ రేంజ్‌లో సినిమాను ప్రమోట్ చేసుకున్న హీరో ఇంకొకరు లేరని పొగిడేస్తున్నారు. ఓ సినిమా కోసం, ప్రమోషన్స్ ఈ వయసులోనూ ఇంత కష్టపడుతున్నాడు.. అంటూ వెంకీమామను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇక వెంకీమామ ఇప్పుడు టాలీవుడ్ సీనియర్ హీరోల్లో టాప్ పొజిషన్‌కు వెళ్లిపోయాడు. ఇన్ని రోజులు అసలు పోటీలోకి కూడా వెంకీమామ ఉండేవాడు కాదు. సీనియర్ హీరోలు అంటే చిరంజీవి, బాలయ్య మధ్యే పోటీ అనేట్టుగా ఉండేది. ఇక నాగార్జున అప్పుడప్పుడు అలా వచ్చి మెరుస్తాడు. కానీ ఎప్పుడూ కూడా పోటీ ఇచ్చే స్థాయిలో కలెక్షన్లను రాబట్టలేదు. ఇక వెంకీ మామ ఎఫ్ 2, ఎఫ్ 3లతో మెప్పించాడు. సైంధవ్ అని గత ఏడాది డిజాస్టర్ హిట్ ఇచ్చాడు. కానీ ఈ సారి మాత్రం ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యేలా బ్లాక్ బస్టర్ హిట్‌ను ఇచ్చాడు. కొన్ని చోట్ల అయితే పుష్ప 2, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డుల్ని కూడా లేపేశాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,